VISALAANDHRA, VIJAYAWADA PHONE :ON 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం A 203

విశాలాంధ్ర

సంపుటి 10] విజయవాడ • 20 ఫిబ్రవరి 1961 సోమవారం • [సంచిక 324

విశాలాంధ్ర
సందా వివరములు
విడి ప్రతి 00-7 న పై ఆదివారం 0-13 న పై

	పోస్టుద్వారా
సంవత్సరమునకు	30-00
ఆరు మాసములకు	15-00
మూడు మాసములకు	7-75
ఒక మాసమునకు	2-60

హైద్రాబాద్ లాఠీఛార్జిపై విద్యార్థి నాయకుని ఖండన

హైద్రాబాద్, ఫిబ్రవరి 19

కాంగో ప్రధానిని దారుణంగా హత్యచేసినందుకు ఖండిస్తూనే, యీ హత్యపై శాంతియుతంగా ప్రదర్శన జరిపి తమ నిరసనను ప్రకటించిన ప్రజలపై హైద్రాబాదు పోలీసులు అనవసరంగానూ, అమానుషంగానూ లాఠీఛార్జి చేసినందుకు తీవ్ర నిరసన తెలుపుతూ హైద్రాబాద్ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ బి శ్రీహరి నేడొక ప్రకటన చేశారు

భారత - చైనాలమధ్య రాజకీయప్రాతిపదికపై ప్రత్యక్షచర్చలు

సరిహద్దువివాద ప్రతిష్టంభన తొలగడాని కిదే మార్గమని భారతకమ్యూనిస్టుపార్టీ సూచన

జమ్మూ - కాశ్మీర్ సరిహద్దు నిర్ణయ సమస్యపై ఏ దేశంతోనైనా వ్యవహరించడానికి ఒక్క భారత ప్రభుత్వానికే హక్కువుందని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

భారత చైనా సరిహద్దు వివాదానికి సంబంధించి ఉభయ ప్రభుత్వాధికారులు జరిపిన సంభాషణల్లో ఏర్పడ్డ ప్రతిష్టంభనను, ఉభయప్రభుత్వాలమధ్య రాజకీయ ప్రాతిపదికపై ప్రత్యక్ష సంప్రతింపులుమాత్రమే ఛేదించగలవని భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడొక తీర్మానంలో చెప్పింది ఎన్ని చిక్కులున్నప్పటికీ, ఉభయత్రా సంతృప్తికరమైన తుదిపరిష్కారాన్ని సాధించే దృష్ట్యా సంప్రతింపుల పద్ధతి కొనసాగుతూనే వుండాలని కూడా పార్టీ సమితి విజ్ఞప్తి చేసింది మీరట్ తీర్మానాన్ని పార్టీ సమితి పునరుద్ఘాటించింది

పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంతో సహా జమ్మూకాశ్మీర్‌లోని ఏ ప్రాంత సరిహద్దు నిర్ణయానికి సంబంధించిన సమస్య విషయంలోనైనా సరే, ఆ విషయమై ఏ ఇతరదేశంతోనైనా వ్యవహరించే హక్కు ఒక్క భారత ప్రభుత్వానికి మాత్రమే వుందని పార్టీ జాతీయసమితితీర్మానం ఉద్ఘాటించింది

భూటాన్ ప్రభుత్వం వెలిబుచ్చిన స్పష్టమైన అభిప్రాయాల దృష్ట్యానూ, సిక్కింలో భారతదేశానికున్న సంబంధాల దృష్ట్యానూ భూటాన్, సిక్కిం ఉత్తర సరిహద్దులను సూచిక సంప్రతింపులన్నీ భారతప్రభుత్వం ద్వారానే [illegible]

పశ్చిమభాగంలోని సంప్రదాయ సరిహద్దులనూ, తూర్పు భాగంలోని మాక్ మోహన్ రేఖనూ ఆచరణలో మన సరిహద్దుగా గుర్తిస్తున్నా పార్టీ మీరట్ తీర్మానాన్ని జాతీయసమితి పునరుద్ఘాటించింది

భారత చైనా అధికారబృందాల సంభాషణల నివేదికను సూచి ప్రస్తావిస్తూ తీర్మానం, ఉభయదేశాల అధికారులూ అంగీకృతమైన నిర్ణయాలకు రానందుకు విచారం వెలిబుచ్చింది సంభాషణల అనంతరంకూడా ఉభయులూ వేర్వేరుగా విభిన్న నివేదికలను తయారు చేసినందుకు కూడా విచారం వెలిబుచ్చింది ఇటు భారత అధికారులూ, అటు చైనా అధికారులూ ఎవరి వాదాన్ని వారు నిరూపించుకోడానికి బృహత్తరమైన సమాచారాన్ని సేకరించారనీ, భారత అధికారులు సేకరించిన సమాచారాన్ని

(మిగతా 6 వ పేజీలో)

య.ం. పి. కాంగ్రెసు తగాదాలు

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో వచ్చిన తగాదాల ఫలితంగా మాజీ మంత్రివర్గ గ్రూపువారు గవర్నరు ప్రసంగాన్ని బహిష్కరించడం నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో తీవ్రమైన విమర్శనకు గురైనాయి

నేడు 90 నిముషాలపాటు పార్లమెంటరీబోర్డు సమావేశం జరిగింది రేపు చురల సమావేశమైనప్పుడు ఉత్తర ప్రదేశ్ వ్యవహారాలను తిరిగి చర్చించుతారు

ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తానుగాని, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌నుగాని సమావేశానికి ఆహ్వానించలేదు అయితే, రెండు గ్రూపులకు చెందిన నాయకులు నెహ్రూ, పంత్‌లతో వేరు వేరుగా సంభాషణలు జరిపారు

ఉభయ గ్రూపులవారూ పట్టుదలతో వ్యవహరించుతున్నందున తగాదాను వెంటనే పార్లమెంటరీబోర్డు పరిష్కరించదని అంటున్నారు

గుప్తాగ్రూపుపట్ల కేవలం నిరసనను తెలియజేయడానికే తాము గవర్నరు ప్రసంగాన్ని బహిష్కరించామనీ, అంతేగాని తమ లో గల శిక్షణా రాహిత్యం వలన బహిష్కరణ జరగలేదని సంపూర్ణానంద్ గ్రూపువారు అంటున్నారు

పార్లమెంటరీ బోర్డు ఒరిస్సా కాంగ్రెసు తగాదాలను గురించి కూడా చర్చించింది

కాసనసభ బడ్జెట్ సమావేశం పూర్తిఅయ్యేంతవరకూ ఒరిస్సా మంత్రివర్గం విషయంలో ఎలాంటి చర్యను తీసుకొనరాదని బోర్డు భావించుతున్నట్లు ఒక ప్రతినిధి తెలియజేశారు

మిశ్రమ మంత్రివర్గం రద్దుకాబడిన తరువాత కాంగ్రెసు పార్టీ ఎలా వ్యవహరించాలో యింతవరకు నిర్ణయం తీసుకోవలేదని అధిష్ఠానవర్గ ప్రతినిధి చెప్పారు

ఇది [illegible] కాంగ్రెసు [illegible] సెక్రటరీతో కలుసుకొని తమ రాష్ట్ర వ్యవహారాలను గురించి చర్చించారు.

లావోస్ యుద్ధంలో అమెరికన్లు

హోనోయ్, ఫిబ్రవరి 18

లావోస్ అంతర్యుద్ధంలో నియంత్రణ యాసెకు సమీపంలో నేడు 18 రోజుల్లోమీద జరిగిన పోరులో ఒక అమెరికన్ అధికారి, ఇద్దరు తాయ్‌లాండ్ సైనికులు పట్టుబడ్డారని పాథెట్ లావో రేడియో ప్రకటించిందని హోనోయ్ రేడియో నేడు తెలిపింది

లావోస్ ప్రజలమీద అమెరికా, తాయ్‌లాండ్‌ల అభివృద్ధి నిరోధకులు దురాక్రమణకు పూనుకున్నప్పటినుండీ 20 మంది అమెరికా అధికారులు, సైనికులు చచ్చిపోయారనీ, ఇంకా అనేకమంది తాయ్, దక్షిణ వియత్నాం, ఫిలిప్పైన్స్ సైనికులను బందీలుగా పట్టుకున్నారనీ ఆ రేడియో ప్రకటించింది

అమెరికా ఉపగ్రహం

కాలిఫోర్నియా, ఫిబ్రవరి 18

[illegible] కార్యాలయం [illegible] అధికార ప్రకటన [illegible] వడింది.

పెకింగ్‌లో లక్ష మంది ప్రదర్శన

రక్తపిపాసుల కర్కశ చర్యకు నిరసనగా

పెకింగ్, ఫిబ్రవరి 18

కాంగో ప్రధాని లుముంబాపై రక్తపిపాస ముష్కరులు జరిపిన క్రూర హత్యాకాండకు వ్యతిరేకంగా చైనా రాజధాని పెకింగ్‌లో లక్షమంది ప్రజలు ఊరేగింపు జరిపారు

ప్రదర్శనలో చైనా ప్రధాని చౌ ఎన్ లై, తదితర నాయకులుకూడా పాల్గొన్నారు

ఆ తర్వాత కార్మికుల ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో చేసిన ప్రసంగాలను నాలుగు లక్షల మంది విన్నారు

పెకింగ్ నగరమంతటా జాతీయ జండాలన్నిటినీ లుముంబా మరణానికి సంతాపసూచకంగా సగంవరకు దించివేశారు చిన్న చిన్న సందులలో నివసించే కుటీరవాసులుకూడా ఎరుపు-బంగారు వర్ణాలలో మెరిసే చైనా జాతీయ జండాలను సగంవరకు దించివేశారు

మాస్కోలో

ఈవారం ఆరంభంలో కాంగో పరిస్థితిని చర్చించడానికి భద్రతాసంఘం పూనుకున్నప్పుడు ఆ భవనం ముంగిట, లోపల పాగిన ప్రజా ప్రదర్శనలతో విరాస కార్యదర్శి హామర్షెల్డ్ భయభ్రాంతుడైపోయాడనీ, విరాస ప్రధాన కార్యాలయాన్ని కాంగో హత్యతో ఉద్రిక్తులైన ప్రజలు చుట్టుముట్టివేశారనీ నేడు "ప్రవదా"పత్రిక వ్రాసింది

"ప్రవదా" పత్రిక న్యూయార్కు-బిలేకరి ఇంకా ఇలా తెలిపారు

"ప్రస్తుతం విరాస భవనానికి వెళ్ళే మార్గాలలో 150 మంది పదాతి పోలీసులు, 75 మంది అశ్వారూఢులైన పోలీసులు, 30 మంది సివిల్ లు మానవరక్షణ్యాన్ని నిర్మించి వున్నారు"

వార్సా నగర మునిసిపాలిటీ ఒక వీధికి లుముంబా పేరుపెట్టడానికి నిశ్చయించింది

క్యూబా రాజధాని హవానాలో 200 మంది యువకులు బెల్జియం దౌత్య కార్యాలయంముందు ప్రదర్శన జరిపారు ఘటనలేమీ జరగలేదు

ఇండోనీషియాలో

500 మంది విద్యార్థులు నేడు జకార్తాలోవున్న బెల్జియం దౌత్య కార్యాలయంమీద దాడిచేశారు అలాగే అమెరికా రాయబారి ఇంటిమీద కూడ దాడిచేశారు లుముంబాసంఘటనీ చేసినందుకు నిరసనగా జరిపిన యీ ప్రదర్శనలో రెండుబోట్లు కుర్చీలు, బెంచీలు తగులబెట్టారు కిటికీలు, తలుపులు, ద్వారబంధాలు బ్రద్దలు చేశారు

ఈరెండుస్థలాలలోనుప్రదర్శకులపైగా పోలీసులు కాల్పులుజరిపి వారందరినీ చెల్లాచెదరు చేయడానికి సన్నీలను గురిపెట్టి ముందుకు లంఘించారు ఈ ఘర్షణలో ఒక విద్యార్థికి ఒక సన్నీ పోటు తగిలింది

బెల్జియం కార్యాలయంమీద జరిగిన దాడిలో బెల్జియం జండాను చించి పారవేశారు అమెరికా రాయబారి ఇంటిపై దాడిజరిగినప్పుడు ఆయన తన కుటుంబంతోసహా సెలవుమీద వెళ్ళారు ప్రదర్శకులు వెళ్ళిపోయిన తర్వాత ఇండోనీషియా ప్రభుత్వం ఆ యింటికి సాయుధ కాపలా వుంచింది

ఇదే సమయంలో ఇండోనీషియా ప్రభుత్వం ప్లాన్సీవిల్లీలో అంటోయిన్ గిజెంగా నాయకత్వాన ఏర్పాటైన ప్రభుత్వాన్నే చట్టబద్ధమైన ప్రభుత్వంగా గుర్తిస్తున్నామని ప్రకటించింది

మలయా ప్రభుత్వ వైఖరి

కాంగోనుండి బెల్జియం వెళ్లిపోవాలి

(మిగతా 4 వ పేజీలో)

పంచాయతీ ఎన్నికలు

కొనకండ్లబ్లాక్‌లో కాంగ్రెసు పరాజయం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

వరంగల్లుజిల్లా జనగాను తాలూకా కొనకండ్ల బ్లాక్ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ ఘోరపరాజయం పొందింది

కాంగ్రెస్ అధికారంలోఉన్న తొమ్మిది పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి ఇందులో రెంటిలోతప్ప తక్కిన అన్ని పంచాయతీలలోను కాంగ్రెస్ ఓడిపోయింది (ఈ రెంటిలోను కాంగ్రెసేతర టిక్కెట్టుపై ఎన్నికైన ఒక సభ్యుని తోడ్పాటుతో తన స్థానాన్ని నిలుపుకోగలిగింది)

ఈ ఎన్నికలలో [illegible] గెల్చి [illegible] యణ ఓడిపోయాడు

కమ్యూనిస్టుపార్టీ 80 స్థానాలకు పోటీజేసి 21 స్థానాలు సంపాదించింది ఈ ఎన్నికలలో అనధికార కాంగ్రెస్ వర్గాన్ని పార్టీ బలపరచింది

ఎన్నికల ఫలితాల వివరాలు ఇవి

అవుతాపురం

ఇది పంచాయతీ సమితి అధ్యక్షుని (కాంగ్రెస్) గ్రామం ఎనిమిది స్థానాలలో కమ్యూనిస్టులు మొట్టమొదటిసారిగా నాలుగు స్థానాలను సంపాదించారు కాంగ్రెస్ నాలుగు స్థానాలను దక్కించుకొన్నది

ఏడునూతల

కమ్యూనిస్టు పార్టీ అయిదు, కాంగ్రెస్ రెండు స్థానాలు గెలుచుకొన్నాయి

కడవెండి

కమ్యూనిస్టుపార్టీ నాలుగు, కాంగ్రెస్ నాలుగు, అనధికార కాంగ్రెసు

(మిగతా 2 వ పేజీ)

స్టాన్లీవిల్లీలో లుముంబా సతి

స్టాన్లీవిల్లీ, ఫిబ్రవరి 18

హత్యచేయబడిన కాంగో ప్రధాని లుముంబా భార్య పోలీస్ లుముంబా నే డిక్కడికి ఒక విమానంలో ఎక్కి వచ్చింది ఆ విమానంలో ఇంకా 41 మంది వున్నారు. వీరిలో పగం మంది బాలబాలికలు

నుక్రుమా పథకం

ఆఫ్రికన్లు మాత్రమే గల కొత్త విరాస ఆధిపత్యం ఉండాలని ప్రతిపాదన

విరాస, ఫిబ్రవరి 18

కాంగోలో ఒక కొత్త విరాస ఆధిపత్యాన్ని నెలకొల్పాలనీ, అందులోని వారందరూ ఆఫ్రికా దేశాలవారేఅయివుండాలనీ, వారి ద్వారా కాంగోలో శాంతి భద్రతల రక్షణకు పూనుకోవాలనీ, కాంగో సైన్యాలన్నిటినీ నిరాయుధం చేయాలనీ ఘనా ప్రభుత్వం విరాస కార్యదర్శి హామర్షెల్డ్‌కు ప్రతిపాదించింది

ఈ ప్రతిపాదన నేడే ఒక టెలిగ్రాంద్వారా హామర్షెల్డ్‌కు అందింది దీనిని ఘనా అధ్యక్షుడు క్వామే నుక్రుమా పంపారు, తన పథకాన్ని వివరించడానికి స్వయంగా విరాస సమావేశంలో పాల్గొన వలసినదని తెలియజేశారు

ఈ కొత్తపథకంలో ఘనా ఇంతవరకు కాంగో విషయంలో అనుసరిస్తున్న తటస్థవైఖరి అంతమైనట్లేనని

దౌత్య, ఆర్థిక వ్యవహారాల్లో దక్షిణాఫ్రికా బహిష్కరణ

తమ స్వాతంత్ర్యపోరాటానికి అవసరమని ఢిల్లీ గోష్ఠిలో దక్షిణాఫ్రికా నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

దక్షిణాఫ్రికాను దౌత్యవ్యవహారాల్లోనూ ఆర్థిక విషయాల్లోనూ పూర్తిగా వేరుపరచి, అక్కడున్న అభివృద్ధినిరోధక నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా తాము గట్టిగా పోరాడేందుకు సహాయపడవలసిందిగా ఆసియా - ఆఫ్రికా దేశాలకు దక్షిణాఫ్రికాలో ఐక్యసంఘటనలోగల పార్టీల నాయకులు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

"పునరుజ్జీవ ఆఫ్రికా" అన్న సరుస్యపై యిక్కడ జరిగిన గోష్ఠిలో దక్షిణాఫ్రికా నాయకులైన స్త్రీయోధులు టి మాంబో, యస్ మాసే, డాక్టర్ కె యస్ దాదూ ప్రసంగిస్తూ ఈ విజ్ఞప్తిని చేశారు.

కామన్‌వెల్త్ నుండి కూడా దక్షిణాఫ్రికాను బహిష్కరించాలని వారు కోరారు దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించాలన్నారు దక్షిణాఫ్రికాలో పరిపాలించుతున్న ఈ నిరంకుశ అభివృద్ధి నిరోధక ముఠా ప్రపంచశాంతికే పెద్దప్రమాదంగావున్నదనీ, దానిని తొలగించాలనీవారు తమ ప్రసంగాల్లో కోరారు

ఈనేడే జరిగిన గోష్ఠిని ఆఫ్రికామంత్రి [illegible] మొరార్జీ దేశాయి తన ప్రసంగంలో యిలా అన్నారు

మానవ విలువలను మంట గలుపుతున్నందుకుదక్షిణాఫ్రికాపై ఆంక్షలను విధించమని దక్షిణాఫ్రికా నాయకులు కోరడంలో అసమంజస మేమీ లేదు అయితే ఒకవేళ యిలాంటి ఆంక్షలను విధించినప్పటికీ, అక్కడ సమస్య పరిష్కారం కావాలంటే, ప్రధాన

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయి క్రికెట్

పాకిస్తాన్ 320 పరుగులకు ఆలౌట్

బొంబాయి, ఫిబ్రవరి 19

లాలా అమర్‌నాథ్ సహాయార్థం ఇక్కడ నిన్న బొంబాయి క్రికెట్ ప్రెసిడెంట్లో అసోసియేషన్ జట్టులో ప్రారంభమైన క్రికెట్ పోటీలలో పాకిస్తాన్ నేడు 320 పరుగులుచేసి అందరూ ఔట్ అయ్యారు

ప్రెసిడెంట్ అసోసియేషన్ జట్టు భోజన విరామసమయానికి ఒక వికెట్ నష్టానికి 111 పరుగులు చేశాక

ముస్తాక్ అలీ, అధికారి బాట్ చేస్తున్నారు

కనిగిరి తాలూకాలో శ్రీ ఎల్లమందారెడ్డి పర్యటన

కనిగిరి, ఫిబ్రవరి

కాసనసభ్యులు శ్రీ ఎల్లమందారెడ్డిగారు కనిగిరి తాలూకాలో గ్రామాల్లో పర్యటన చేశారు.

బోమిరెడ్డిపల్లె, పెదఅలవలపాడు, ఎనిమిరెడ్డివారిపల్లె, తాళ్ళూరు, బుడ్డారెడ్డిపల్లె, పెదచెర్లోపల్లి, చేపకంపల్లి, పెదయిర్లపాడు, జేబుకుర్లవారి పల్లె, పిల్లివారిపల్లె, గుంటుపల్లి, వగ్గంపల్లి కూలీలను రైతులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొన్నారు

లుముంబా అమరజీవి

కావలి కళాశాల సభలో ప్రిన్సిపాల్ శ్రీ పట్టాభి రామరెడ్డి జోహార్లు

కావలి, ఫిబ్రవరి 18

"ఆఫ్రికా ఖండం ఒక మహానాయకుణ్ణి కోల్పోయింది ఆఫ్రికా ఖండవాసులు,అభ్యుదయకాములలుముంబా పేరును చిరస్థాయిగా చేయగలరు ప్రజలహృదయాలలో ఆయనత్యాగశీలం ప్రకాశిస్తూనే ఉంటుంది" అని కావలి కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పట్టాభి రామరెడ్డిగారు 15వ తేదీన లుముంబా స్మారకసభలో అన్నారు

కావలి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఈ సభ జరిపారు ప్రిన్సిపాల్ పట్టాభిరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు

ఆయన తన ప్రసంగంలో యిలా అన్నారు

"ఆఫ్రికాఖండం ఒక మహానాయకుణ్ణి కోల్పోయింది సామ్రాజ్యవాద కిరాతకుల బేజిక్కి లుముంబా చిత్రహింసలకు గురై మరణించాడు ఆయన ఉత్తమ దేశభక్తుడు, స్వాతంత్ర్యసాధనే ఆఫ్రికాలో పీడిత ప్రజలు బలపరాజ్యనీతిని, సామ్రాజ్యవాదాన్ని మూకుమ్మడిపోరాటంతో పెకలించివేయగలరు వారికి మన సానుభూతి ఉంటుంది"

తర్వాత శ్రీ వెంకట భుజంగరాయశర్మగారు "విశాలాంధ్ర"పత్రికలో ప్రకటించిన లుముంబా గేయాన్ని ఆదివినిపించారు

శ్రీ ఎం జె. ఎం మాణిక్యలింగారు సంతాప తీర్మానాన్ని చదివారు శ్రీ మాధవరావుగారు దానిని బలపరుస్తూ మాట్లాడారు

లుముంబా స్మృతికి గౌరవ సూచకంగా సభికులంతా [illegible] మౌనంగా నిలుచున్నారు

ప్రిన్సిపాలు తండ్రి పరిశ్రమతో సభముగిసింది

పరిశీలకుల భావం ఈ పథకంలోని ప్రధానాంశాలు ఇవి

1 కాంగోలో ఒక సరికొత్త విరాస ఆధిపత్యాన్ని నెలకొల్పడం

2 ఇందులో ఆఫ్రికా దేశస్థులే వుండాలి, వీరు కాంగో శాంతిభద్రతల బాధ్యత వహించాలి

3 కాంగో సైన్యాలన్నిటినీ నిరాయుధం చేయాలి ఆ సైనికులందరు తమ తమబారాకాసులకుతరలిపోవాలి తమ ఆయుధాలన్నిటినీ కొత్త విరాస ఆధిపత్యానికి అప్పగించివేయాలి

4 కాంగో జాతీయ సైన్యాన్ని పునర్నిర్మించాలి ఇందులో ఏ కాంగో ముఠా అయినా చేరడానికి నిరాకరిస్తే బలప్రయోగం చేయాలి

5 కాంగో సైన్యంలో ఇప్పుడున్న ఆఫ్రికాయేతరులందరినీ వెంటనే దేశ బహిష్కరణ కావించాలి

6 కొత్త విరాస ఆధిపత్యం రాజకీయఖైదీలందరినీ విడుదల చేయాలి,వీని ఆధిపత్యాన కాంగో పార్లమెంటును పునస్సమావేశపరచాలి

7 కాంగోలోవున్న విదేశీయ దౌత్య ప్రతినిధివర్గాలన్నీ వెంటనే కాంగోను విడిచిపోవాలి ఆదిధంగా ప్రచ్ఛన్న యుద్ధం కాంగోలో ప్రవేశించకుండా చూడాలి

అధ్యక్షుడు నుక్రుమా తన యీ పథకాన్ని విరాస కార్యదర్శికి పంపుతూ తన సందేశ పూర్వాన్ని ప్రస్తుతం సమావేశమవుతున్న భద్రతా సంఘ సభ్యులందరకు పంచిపెట్టాలని, తీరు దాని విషయమై అత్యవసరంగా జవాబివ్వాలనీ కోరారు

వున్నది అసలు లాఠీఛార్జికి నిస్తేజకంగా పోలీసులు దిగారు

వర్నకూడా క్రిందకు పడవేసి లాఠీతో బాదారు"

లుముంబా హత్యకు బొంబాయిలో నిరసన

కార్మిక ప్రదర్శకులపై అమానుషంగా లాఠీఛార్జి

30మందికిగాయాలు,ఇద్దరుకమ్యూనిస్టులకు రక్తపుకోల్లు;ఇదిఅతిక్రూరమనిశ్రీమిరాజ్‌కర్

బొంబాయి, ఫిబ్రవరి 18

కాంగో ప్రధాని లుముంబా హత్యకు నిరసనగా ఇక్కడ ఊరేగింపు జరుపుతున్న కార్మికులపై నేటి సాయంత్రం పోలీసులు అమానుషంగా లాఠీఛార్జీ చేశారు

పోలీసులు ఆకస్మికంగా లాఠీఛార్జీ జరిపారు ఫలితంగా ముప్పయిమందికి గాయాలు తగిలాయి అందులో ముగ్గురికి చాలా తీవ్రంగా తగిలాయి వారిలో ఇద్దరు కమ్యూనిస్టు నాయకులు వీరు ముగ్గురికీ రక్తం విపరీతంగా కారుతుండగా సమీపంలో వున్న ఆసుపత్రికి చేర్చబడ్డారు కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరు విశాల బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ పి కె కర్ణే మరొకరు కార్మికనాయకుడు శ్రీ జి యల్ రెడ్డి గాయపడిన వారిలో మహారాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు కాపూరావు, యస్ జి టంబిట్కార్ గారలు కూడ వున్నారు

బెల్జియం కార్యాలయ భవనానికి నూరుగజాల దూరంలో ఈ లాఠీఛార్జీ జరిగింది

శ్రీ మిరాజ్‌కర్ ప్రకటన

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్ యస్ మిరాజ్‌కర్ ఒక ప్రకటనలో ఇలా తెలియ జేశారు

"ప్రదర్శకులను పెద్దపోలీసు బలగం ఆకస్మికంగా అడ్డుకొన్నది ఘర్షణను కావాలని పెట్టుకోవాలనే పోలీసులు వచ్చినట్లు వారి బలగాన్నిబట్టి తెలుస్తున్నది

బెల్జియం కార్యాలయానికి మెమొరాండం ఇవ్వడానికి నేను, వైద్య ప్రభాకర్ పోలీసుప్రాకారం దాటిపోయామో లేదో ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం ప్రారంభించారు

మహారాష్ట్ర శాసనసభ్యులు, బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు వంటి ప్రముఖులు కూడ వున్నారు

ఈ లాఠీఛార్జీ అత్యంత పైశాచికంగా పోలీసులు దిగారు

వర్నకూడా క్రిందకు పడవేసి లాఠీతో బాదారు"

కావలి కళాశాల సభలో ప్రిన్సిపాల్ శ్రీ పట్టాభి రామరెడ్డి జోహార్లు

కావలి, ఫిబ్రవరి 18

"ఆఫ్రికా ఖండం ఒక మహానాయకుణ్ణి కోల్పోయింది ఆఫ్రికా ఖండవాసులు,అభ్యుదయకాములలుముంబా పేరును చిరస్థాయిగా చేయగలరు ప్రజలహృదయాలలో ఆయనత్యాగశీలం ప్రకాశిస్తూనే ఉంటుంది" అని కావలి కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పట్టాభి రామరెడ్డిగారు 15వ తేదీన లుముంబా స్మారకసభలో అన్నారు

కావలి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఈ సభ జరిపారు ప్రిన్సిపాల్ పట్టాభిరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు

ఆయన తన ప్రసంగంలో యిలా అన్నారు

"ఆఫ్రికాఖండం ఒక మహానాయకుణ్ణి కోల్పోయింది సామ్రాజ్యవాద కిరాతకుల బేజిక్కి లుముంబా చిత్రహింసలకు గురై మరణించాడు ఆయన ఉత్తమ దేశభక్తుడు, స్వాతంత్ర్యసాధనే ఆఫ్రికాలో పీడిత ప్రజలు బలపరాజ్యనీతిని, సామ్రాజ్యవాదాన్ని మూకుమ్మడిపోరాటంతో పెకలించివేయగలరు వారికి మన సానుభూతి ఉంటుంది"

తర్వాత శ్రీ వెంకట భుజంగరాయశర్మగారు "విశాలాంధ్ర"పత్రికలో ప్రకటించిన లుముంబా గేయాన్ని ఆదివినిపించారు

శ్రీ ఎం జె. ఎం మాణిక్యలింగారు సంతాప తీర్మానాన్ని చదివారు శ్రీ మాధవరావుగారు దానిని బలపరుస్తూ మాట్లాడారు

లుముంబా స్మృతికి గౌరవ సూచకంగా సభికులంతా [illegible] మౌనంగా నిలుచున్నారు

ప్రిన్సిపాలు తండ్రి పరిశ్రమతో సభముగిసింది

శార్వరినామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ షష్ఠి తె 4 20
అశ్వ ప 3 47

విశాలాంధ్ర

సోమవారం 20-2-61

అవమానకర చర్యలు

లుముంబా హత్యపట్ల అసమ్మతి ప్రదర్శిస్తున్న ప్రజలపై హైద్రాబాద్, బొంబాయి నగరాల్లో పోలీసులు ప్రవర్తించిన తీరు చాల దారుణంగా వున్నది

ప్రదర్శనలు ప్రశాంతంగా జరిగాయి అయినా, పోలీసులు కయ్యానికి కాలు దువ్వినట్టు అకారణంగానూ, ఆకస్మికంగానూ ప్రదర్శకులమీద విరుచుకుపడ్డారు ఎటువంటి హెచ్చరికా లేకుండా లారీలతో స్వైరవిహారం చేశారు కనపడ్డ వారినల్లా చావమోదారు కమ్యూనిస్టు నాయకులనూ శాసనసభ్యులనూ కార్మిక నాయకులనూ ప్రత్యేకించి కొట్టారు ఎందరికో గాయాలు తగిలాయి; నెత్తురు కారింది

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య, పార్లమెంటు సభ్యులు డా॥రాజబహదూర్‌గౌడ్, ఎ ఎటి యు ఎ కార్యదర్శి శ్రీసత్యనారాయణరెడ్డి ఎటి కమ్యూనిస్టు నాయకులు శ్రీ మహేంద్ర శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మున్నగువారూ, బొంబాయిలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మిరాజ్‌కర్ శాసన సభ్యులు శ్రీ బాపూరావు మున్నగువారూ లారీఛార్జికి గురయ్యారు

ప్రపంచాన్నంతటినీ విభ్రమపరుచు[illegible] దర్శిస్తూ ఉండగా వాళ్ళ పోలీసులు ఇట్టి ముష్కర చర్యలకు తలపడడం భారత జాతికే తీరని అవమానకరం

"లుముంబా హత్య అమానుషం; పైశాచికం

"లుముంబా కాంగో స్వాతంత్ర్యవీరుడు; కాంగో జాతీయోద్యమ స్థాపకుడు కాంగో ప్రజానీక మంతటికీ అభిమాన నాయకుడు

"ఈ హత్య ప్రపంచంలోని ప్రతి వ్యక్తికీ తీరని అగ్రహం కలిగించింది దీని పరిణామాలు ఎంతయినా తీవ్రంగా ఉండగలవు లుముంబాను హత్య చేసిన స్థలం బయటపడితే అది ఒక మహా యాత్రాస్థలమవుతుంది" అని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ఉగ్గడించిన 48 గంటలకు హైద్రాబాద్‌లోనూ అమర్నాథు బొంబాయిలోనూ లుముంబా హత్యను నిరసించిన వారిపై నిష్కారణంగా లారీ ఛార్జీ జరిపి, నెత్తురు కళ్లజూడడం ఎవరికైనా ఆశ్చర్యం కలిగించక మానదు

ఒక ఊరు కాదు; ఒక నాడు కాదు ప్రధాని నెహ్రూ అన్నట్టు, ఈ ఘోరకలిపై లోకమంతా అట్టుడికిపోతున్నది దేశదేశాలా అసమ్మతి ప్రదర్శనలు జరుగుతున్నాయి హంతకులైన షోంబే మొబుటూలనూ బెల్జియం సామ్రాజ్యవాదులనూ, ఐరాస కార్యదర్శి హామర్షెల్డునూ తెగనాడుతూ గడ్డిబొమ్మలను తగలబెట్టడం, బెల్జియం దౌత్య కార్యాలయాలను దగ్ధం చేయడం సర్వసామాన్యమయింది

అట్టి పరిస్థితుల్లో భారత పోలీసులు అసమ్మతి ప్రదర్శనలను కూడా సహించలేక అకృత్యాలకు పాల్పడటం క్షమించరానిది

హైద్రాబాద్ బొంబాయి నగరాల్లో లారీఛార్జికి కవ్వింపు చర్యకూ కారణభూతమైన పోలీసు ఉద్యోగులపై భారత ప్రభుత్వం తక్షణం విచారణ జరిపించి శిక్షించాలి ఇకనుండి ఇట్టి దారుణ చర్యలు జరగకుండా ఆపాలి లేకపోతే ఇవి భారతజాతికే తీరని కళంకం కాగలవని హెచ్చరిస్తున్నాం

అలెగ్జి నికొలయేవిచ్ కోసిగిన్

భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 20 వ తేదీన న్యూఢిల్లీకి వస్తున్న సోవియట్ మంత్రివర్గ ప్రథమ ఉపాధ్యక్షుడు ఎ ఎన్ కోసిగిన్ జీవిత సంగ్రహం ఇక్కడ పొందుపరుస్తున్నాం శ్రీ కోసిగిన్ భారతదేశంలో రెండు వారాలపాటు వుంటారు

అలెగ్జీ నికొలయేవిచ్ కోసిగిన్ సోవియట్ ప్రభుత్వ ప్రముఖ నాయకుల్లో ఒకరు, సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ అధ్యక్షవర్గ సభ్యుడు, సోవియట్ దేశ మంత్రి మండలి ఉపాధ్యక్షుడు సోవియట్ దేశ సుప్రీమ్ సోవియట్ ప్రతినిధి

1927 నుండి సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీలో సభ్యుడుగా ఉంటున్నారు

ఎ ఎన్ కోసిగిన్ 1904లో పీటర్స్‌బర్గ్ (ఇప్పటి లెనిన్‌గ్రాడ్) లోని ఒక కార్మిక కుటుంబంలో జన్మించారు 1919లోయెర్రసైన్యంలో చేరారు 1921 నుండి 1924 వరకూ లెనిన్‌గ్రాడ్ సహకార సెకండరీ పాఠశాలలో చదువుకొన్నారు ప్రత్యేక సెకండరీ పాఠశాలలో విద్యను పూర్తిచేసుకొన్న తర్వాత సైబీరియాకు వెళ్ళి 1929 తరకూ పినియోగదార్ల సహకార సంఘంలో పని చేశారు తుండల వినియోగదార్ల సహకార సంఘంలో బోధకునిగా, ఇన్‌కులర్స్ మండలంలోని సహకార సంఘాల లెనాసమితిబోర్డుసభ్యుడుగా, సైబీరియా ప్రాంతీయ సహకారసంఘాల సమితి ప్లానింగుశాఖ అధిపతిగా ఉద్యోగాలను నిర్వహించారు 1935 [illegible] జవులి విద్యాసంస్థ పట్టభద్రుడు లెనిన్‌గ్రాడ్ వెల్యుబోవ్ మిల్లుకు డైరెక్టరుగా తర్వాత సాధు రూపరేండెంటుగానూ పని చేశారు 1937 లో లెనిన్‌గ్రాడ్‌లోని అక్టోబరు స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్లుకు డైరెక్టరుగా నియమింపబడ్డారు సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్కులు) న్యాబోర్డ్ జిల్లా కమిటీ సభ్యుడుగా న్యాబోర్డ్ పార్టీలో చురుకుగా పని చేశారు 1938 జూలైలో ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్కులు) లెనిన్‌గ్రాడ్ నుండలకమిటీ పరిశ్రమలు, రవాణా శాఖ అధిపతిగా నియమింపబడ్డారు 1938 అక్టోబరులో లెనిన్‌గ్రాడ్ నగర శ్రామికప్రజల ప్రతినిధుల సోవియట్ కార్యవర్గాధ్యక్షుడుగా యెన్నుకొనబడ్డారు 1939 - 40 మధ్య సోవియట్ దేశ జవులి పారిశ్రామిక శాఖ ప్రజాకమిస్సార్‌గా పనిచేశారు పార్టీ 18 వ మహాసభలో (1939) ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ (బోల్షివిక్‌లు) కేంద్ర కమిటీ సభ్యులుగా యెన్నుకొనబడ్డారు 1940 - 46 మధ్య సోవియట్ దేశ ప్రజాకమిస్సార్ల కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు 1943 - 46 మధ్య రష్యన్ సమాఖ్య ప్రజాకమిస్సార్ల కౌన్సిల్ అధ్యక్షుడుగాకూడా పని చేశారు 1946 మొదలుకొని 1953 వరకూ సోవియట్ దేశ మంత్రి మండలి ఉపాధ్యక్షులుగా పనిచేశారు

దేశభక్తి ప్రపూరిత యుద్ధకాలంలో ఎ ఎన్ కోసిగిన్ దేశ క్షణశాఖలో అనేక ముఖ్యమైన ప్రభుత్వోద్యోగాలను నిర్వహించారు ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీకు (బోల్షివిక్కులు) కేంద్రకమిటీ రాజకీయ సమితి ప్రత్యామ్నాయ సభ్యుడుగా యెన్నుకొనబడ్డారు 1948 లో సోవియట్ దేశ ఆర్థికమంత్రిగా నియమింపబడ్డారు 1948 డిసెంబరులో ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ లఘుపరిశ్రమల శాఖా మంత్రిగా నియమింపబడ్డారు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 19 వ మహాసభ (అక్టోబరు, 1952) లో సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీసభ్యుడుగా యెన్నుకొనబడ్డారు 1953 సెప్టెంబరునుండి సోవియట్ దేశ నిత్యవినియోగవస్తు పారిశ్రామిక శాఖా మంత్రిగా ఉన్నారు 1957 జూన్ నుండి ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ అధ్యక్షవర్గం ప్రత్యామ్నాయ సభ్యుడుగా, 1960 మే నుండి సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అధ్యక్ష వర్గ సభ్యుడుగా ఉన్నారు 1953 డిసెంబరు నుండి సోవియట్ దేశ మంత్రిమండలి ఉపాధ్యక్షులుగా ఉంటున్నారు 1959 మార్చినుండి సోవియట్ ప్రభుత్వ ప్లానింగు కమిషన్ అధ్యక్షుడుగా పని చేస్తున్నారు 1960 మేలో ఎ ఎన్ కోసిగిన్ సోవియట్ దేశ మంత్రి మండలి ప్రథమ ఉపాధ్యక్షుడుగా నియమింపబడ్డారు

ఎ ఎన్ కోసిగిన్ వివిధ రకాల సోవియట్ దేశ పతకాలనూ, బిరుదులనూ పొందారు

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు బిల్లు

తొలి పరనం సమాప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ద్విసభ్య నియోజకవర్గాలను రద్దు చేసే బిల్లు తొలిపరనాన్ని నేడు లోక్‌సభ ఆమోదించింది ప్రజాభిప్రాయం కోసం బిల్లును పంపాలని శ్రీ మహావీర్ త్యాగిచేసిన సూచనను సభ అంతకు ముందు నిరాకరించింది

శ్రీ ఎ ఎ జైన్ ప్రతిపాదించిన కొన్ని ముఖ్యమైన సవరణలు తగుతు అందజేయబడలేదని కొంతమంది సభ్యులు తెలియజేసినా మీదట ద్విసభ్య నియోజకవర్గాల విభజన, గుజరాతుకు ప్రత్యేక మినహాయింపుకు సంబంధించిన అంశాల చర్చను సోమవారంనాటికి వాయిదా వేశారు

ఒక ప్రత్యేక స్థానానికి శాశ్వతంగా ఒక ముద్ర (రిజర్వుడు అని కాని జనరల్ అని కాని) పడకుండా కొంతమేరకు పద్ధతిని ప్రవేశపెట్టాలని శ్రీ ఎ పి జైన్ ఒక సవరణ ప్రతిపాదించారు

నాన్‌బ్లాక్ ప్రాంతాలకు బడ్జెట్ కేటాయింపులు

సమావేశంలో నిరసన

బందరు ఫిబ్రవరి 16

నాన్‌బ్లాక్ ప్రాంతాలకు డబ్బు కేటాయించడంలో జరిగిన లోపాలను నేడు కృష్ణాజిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశంలో కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శాఖాని వెంకటరత్నంగారలు నిశితంగా విమర్శించారు ఈ బడ్జెట్ తయారుచేయడంలో పక్షపాతం జరిగిందని వీరు నిరసించారు ఈ విమర్శ దృష్ట్యా బడ్జెట్‌ను సవరించడానికి సమావేశాన్ని గురువారంనాడు కొంతసేపు వాయిదా వేశారు

వుయ్యూరు పాలిటెక్నిక్‌ను, వుయ్యూరులోనే వుంచాలని ముఖ్యమంత్రిని కోరుతూ తీర్మానించారు

డిప్యూటీ ఇనస్పెక్టర్ల పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 19

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యాన 1960 డిసెంబరులో డిప్యూటీఇన్‌స్పెక్టర్లకు జరిపినపరీక్షలో ఈదిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థులు కృతార్థులైనారు

ప్రథమప్రశ్నాపత్రం 7020 24 25 27 137 38 283 96 87 88 89 92 346 49 50 53 453 54 55ఎ 60 64 67 69 70 852 55 57 8243 48 49 50 51 53 54 428ఎ 25 26 27 29 30 628 29 30 704 07 08 09 10ఎ 97 99 800 957 58 59 60 62 9178

ద్వితీయ ప్రశ్నాపత్రం 7020 22 23 138 290 92 350 52 55 453 55ఎ 57 64 69 70 80 852 54 55 57ఎ 912 8243 45 49 54 61 62 428 27 29 30 45 706 98 99

తృతీయ ప్రశ్నాపత్రం 7453 80 86 852 57 57ఎ 912 46 8243 61 64 424 45 49 50 976 9178 7026ఎ 32ఎ 284 92ఎ 462 66 81 911ఎ 8250ఎ 635 705ఎ 09ఎ 10 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి

ఎద్యుచ్ఛక్తి శాఖ అకౌంటెంట్ల పరీక్ష

ఆంధ్ర విద్యుచ్ఛక్తి శాఖలో చీఫ్ అకౌంటెంట్లకు, డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్లకు జరిపిన పరీక్షలో 7498 8271, 8455-ఎ నంబర్లుగలఅభ్యర్థులు ఉత్తీర్ణులైనారు

ఫారెస్టుశాఖ భాగ 1 ఒకటి, రెండు ప్రశ్నాపత్రాలలో, 8482 బి నంబరు అభ్యర్థి ఉత్తీర్ణుడైనాడు 8015 నంబరు ఫలితం తర్వాత ప్రకటింపబడుతుంది

భాగం 2 మూడవ పశ్నాపత్రంలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

ఆంధ్ర యూనివర్శిటీ రీసెర్చి డిగ్రీలు

వాల్తేరు, ఫిబ్రవరి 18

"ప్రభుత్వాధ్యక్షత్వాన్నతన్న పారిశ్రామిక పెట్టుబడి సంస్థలు" అన్న అంశంపై థీసిస్ సమర్పించిన శ్రీ ఎన్ సి గోపాలాచార్యులు, ఎం కాం, గారికి ఆనర్స్ డిగ్రీ యివ్వడానికి ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్ బాడీ, ఇటీవల నిర్ణయించారు

కుమారి పి తారాపతి [illegible] డి ఎస్‌సి డిగ్రీ యివ్వనిర్ణయించారు

నాగపూర్‌లో మిల్లుల పని తిరిగి కొనసాగింపు

నాగపూర్, ఫిబ్రవరి 18

ఖాపర్‌ఖేడా ధర్మల్ స్టేషన్ నుండి తిరిగి విద్యుచ్ఛక్తి సప్లయి అయినందున నాగపూర్‌లోని జవులిమిల్లులన్నీ, దాదాపు పరిశ్రమలన్నీ తిరిగి పని ప్రారంభించాయి బొగ్గు కొరత మూలంగా విద్యుచ్ఛక్తి సరఫరా లేక ఒకరోజు ఇవన్నీ మూలబడిన విషయం పాఠకులకు విదితమే

ప్రసూతి కాలంలో స్త్రీ కార్మికులకు సహాయం

రోజు వేతనం ముప్పావలా నుండి రూపాయకు పెంచాలని సంయుక్త సంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ప్రసూతి కాలంలో కార్మిక స్త్రీకి సహాయంగా చెల్లించే దిన వేతనాన్ని పన్నెండు అణాలనుండి రూపాయకు పెంచాలని ప్రసూతి కాలంలో కార్మిక స్త్రీలకు సహాయం చేసే బిల్లుపై పార్లమెంటునియమించిన సంయుక్తసంఘం తన నివేదికలో మార్చించింది ప్రసూతికి ముందు, ఆ తర్వాత ఆరు వారాలపాటు పనిచేయక పోయినప్పటికీ సహాయం చేసేందుకై బిల్లులోని నిబంధనలు సంయుక్త సంఘం సడలించింది

నివేదికను నిన్న పార్లమెంటుకు సంఘం సమర్పించింది

కొన్ని నిర్దిష్ట కాలాల్లో మాత్రమే పనిచేసే స్వభావంగల సంస్థలు బిల్లులోని ఉప నిబంధనల ప్రకారం అసలు నిబంధనలు పాటించనవసరం లేదు అలాంటి ఉప నిబంధనలను సంఘం రద్దుచేసింది

బిల్లులోని కొన్ని అంశాలపై కొందరు సభ్యులు వేదాభిప్రాయం వ్యక్తపరచారు ప్రారంభదశలోనే పరిశ్రమలు, గనులు, తోట భూములోని కార్మికులతోపాటు తదితర వ్యాపార సంస్థలకుకూడ ఈ బిల్లును వర్తింపజేయాలని భేదించిన సభ్యులు కోరారు

బ్రిటిష్ రాణి రాక సందర్భంలో ఫిబ్రవరి 20 వ తేదీన మద్రాసు నగరంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవును ప్రకటించింది

పంచాయతీ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

రెండు స్థానాలు గెలుచుకొన్నాయి

దడిదెపల్లి

కాంగ్రెస్ పూర్తిగా ఓడిపోయింది కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటి సారిగా అయిదు స్థానాలు సంపాదించింది అనధికార కాంగ్రెస్ మూడు స్థానాలలో గెలుపొందింది

పెదవంగర

కాంగ్రెస్ పూర్తిగా ఓడిపోయింది కమ్యూనిస్టుపార్టీకి మొట్టమొదటి సారిగా రెండుస్థానాలు లభించాయి అనధికార కాంగ్రెసు ఆరుస్థానాలు సంపాదించింది

కడకండ్ల

కాంగ్రెసు పూర్తిగా ఓడిపోయింది అనధికార కాంగ్రెసు అన్నిస్థానాలలోను గెలుపొందింది

గూడూరు

కాంగ్రెసుకు తొమ్మిది స్థానాలు, కమ్యూనిస్టులకు ఒక స్థానము లభించాయి

చిసమడూరు

కాంగ్రెస్ ఇక్కడ పోటీ చేయడానికే సాహసించలేదు అనధికార కాంగ్రెస్‌అభ్యర్థులు తొమ్మిదిస్థానాలు, కమ్యూనిస్టులు ఒక స్థానమూ గెలుచుకొన్నారు

దేవరుప్పుల

కాంగ్రెస్ ఓడిపోయింది మొత్తం పంచాయతీ స్వతంత్రులకు వెళ్ళింది కాసా నారాయణ బృందం ఓడిపోయింది

బయ్యవరం పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు

బయ్యవరం పంచాయతీ అధ్యక్షుడుగా కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ బొందలపాటి వెంకట నరసింహారావు, ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ వేములపల్లి వెంకటప్పయ్యగార్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ బోర్డు గతంలో కాంగ్రెస్‌పార్టీ స్వాధీనంలో ఉండేది. (వి వి)

సబార్డినేట్ ఆఫీసర్ల అకౌంట్ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

1960 డిసెంబరునుండి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సబార్డినేట్ ఆఫీసర్లకు జరిపిన అకౌంట్ పరీక్ష (ఒకటోభాగం)లో ఈ దిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థులు కృతార్థులైనారు

ప్రథమశ్రేణి

1660 65 78 1728 25 41 2817 25 59 2462 66 81 3045 407 553 88 4061-63ఎ 654 5018 48 412 512 6299 589

ద్వితీయ శ్రేణి

17-ఎ 157 65 248 52 61 62 69 80 86 96 99 99-ఎ 304 08 14 17 19 21 22 25 26 28 81 82 84 86 89 45 47 48 49 53 65 66 76 74 75-ఎ 76 79 81 82 93 406 07 08 09 62 78 98 98-ఎ 501-ఎ 502-ఎ 03 08 14 85 627 57 711 15 75 76 77 78-ఎ 79 80 82 87 88 89 91 92 94 96 98 99 808 04 06 07 09 నుండి 15 18 29 ఎ 80 833 నుండి 86 89 44 51 52 58 58 60 63 64 68 69 78 80 98 900 01 03 06 07 14 16 17 18 20 నుండి 23 26 29 30 32 33 35 38 40 నుండి 43 46 49 51 54

1070 157 58 64 నుండి 69 72 75 80 నుండి 84 90 91 93 97 99 201 03 04 07 11 15 19 20 22 23 25 26 29 31 35 37 40 41 42 44 46 62 65 66 71 81నుండి 85 96 385 452 527 53 627 31 32 34 35 36 39 40 42 45 47 48 51 నుండి 59 62 66 69 70 71 72 79 నుండి 82 84 85 87 నుండి 92 94 96 702 06 07 11 14 18 24 26 27 29 30 31 ఎ 32 33 36 37 38 40-ఎ 42 నుండి 48 54 55 56 59 61 65 68 69 71 78 నుండి 84 86 88 90 91 92 99 878

2017 36 81 82 247 50 54 నుండి 57 64 71 72 84 85 91 95 96 97 301 03 11 11ఎ 16 24 28 41 నుండి 46 49 52 '4 55 62 67 69 71 73 76 77 80 నుండి 85 87 88 89 89ఎ 90 92 98 [illegible] 03 13 14 14ఎ [illegible] 80 80ఎ 81 88 89 42 44 48 ఎ 51 52 57 58 59 61 67 72 77 78 80 82 85 86 87 90 93 94 96 501 03 14 14ఎ 16 నుండి 19 21 నుండి 25 25ఎ 29 30 31ఎ 35 36 40 44 68ఎ 83 721 28 74 97ఎ 806 08ఎ 25 39

8021 27 29 30 32 40 47 50 56 59 62 64 66 68 70 71 76 77 82 88 92 97 102 13 14 19 28 25నుండి 29 33 39 42 43 45 46 47 50 51 53 55 56 58 61 63 67 69 73 74-ఏ 75 76 87 89 91 93 202 04 10 18 19 33 37 40-ఏ 41 46 56 59 నుండి 62 71 77 78 80 83 84 86 87 88 92 93 800 01 03 04 07 10 11 15 23 26 27 28 36 38 39 40 42 44 45 47 48 50 54 నుండి 57 59 60 62 68 69 70 73 76 నుండి 79 83 84 86 86ఎ 87 89 91 92 94 96 99 400 01 02 04 05 06 14 16 18 నుండి 22 24 26 29 నుండి 31 33 40 45 47 49 52 55 57 61 66 70 75 79 85 87 88 90 నుండి 94 504 05 13 18 22 28 30 36 38 43 52 55 56 59 63 64 66 67 72 నుండి 76 80 83 893 909 12 13 17 27 32 40 45 65

4035 36 37 39 41 43 46 నుండి 58 55 57 58 60 64 67 68 70 నుండి 76 78 79 80 83 నుండి 86 88 92 94 96 97 99 101 02 03 07 09 10 11 13 14 17 నుండి 20 22 24 25 27 31 36 37 37ఎ 38 39 42 44 46 47 48 51 53 57 నుండి 60 64 67 68 70 72 74 76 78 79 81 82 84 నుండి 87 90 నుండి 94 98 203 04 06 07 08 14 నుండి 20 23 24 27 31 32 33 37 నుండి 41 43 44 47 47 ఎ 48 49 320 433 96 516 18 25 31 620 21 22 24 29 30 36 37 37 ఎ 38 40 42 44 49 50 52 55 63 64 65 70 71 73 76 78 80 83 84 90 95 97 98 99 701 నుండి 04 06 08 09 11 13 14 16 18 నుండి 21 23 24 27 31 32 35 37 44 45 50 51 52 55 నుండి 58 62 నుండి 66 73 75 76 77 79 82 87 88 90-సి 90-డి 853 902-ఎ 69 71 76 79 80 82 84 85 86 90 నుండి 93

5000 01 01-ఎ 05 09 11 12 16 22 23 25 28 33 37 39 40 41 43 నుండి 46 49 50 53 54 55 58 59 62 64 65 67 68 133 237 38 71 368 70 71 74 75 78 నుండి 81 83 84 85 89 99 405 10 11 12-ఎ 15 19 21 23 24 27 29 33 35 41 42 44 నుండి 49 53 55 57 నుండి 62 65 67 69 72 74 76 79 86 93 నుండి 97 501 03 06 09 10 13 15 604 73 721 ఎ 22-ఎ 27 28 35 41 47 62 73 812 16 18 21 26 31 32 34 37 38-39 41 42-ఎ 43 44 45 48 49 52 53-ఎ 55 56 57 60 64 68 70 72 76 77 79 80 83 84 88 89 91 92 94 95

3061 74 114 91-ఎ 95 96 200 03 17-ఎ 84 92 93 94 96 97 98 300 01 03 నుండి 07 09 10 15 నుండి 18 20 22 23 28 33 34 38 40 44 46 49 55 నుండి 58 60 62 63 64 71 73 76 80 82-ఎ 88 90 91 92 93 95 98 99 401 02 04 నుండి 07 09 14 నుండి 19 21 22 25 26 28 29 31 34 43 44 563 64 75 77 78 79 84 87 93

1034 1152ఎ 70 79 82 1667 1728 2333 2866 2434 2515 3444 3408 4228 4229 4656 4666 5400 6566 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి

87 282 815 889 నంబర్ల ఫలితాలు [illegible]

ఉదకమండలంలో ముడిఫిలిమ్ ఫ్యాక్టరీ

మదాసు మంత్రి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 18

ఫొటోగ్రాఫ్ ముడిఫిలిమ్ ఫ్యాక్టరీని ఉదకమండలంలో నెలకొల్పడానికి ఒక ప్రదేశాన్ని ఎన్నుకొన్నట్లు మద్రాసు పారిశ్రామిక మంత్రి అరి వెంకట్రామన్ నేడు మద్రాసు శాసనసభలో తెలియజేశారు "హిందూస్తాన్ ఫొటో ఫిలిమ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ" పేరుతో కేంద్ర ప్రభుత్వం దీనిని నెలకొల్పి నిర్వహించుతుందన్నారు అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ఇది ఫ్రెంచివారి సహకారంతో నెలకొల్పబడిందనీ, దీని నాణ్యంగురించి భయపడనవసరంలేదనీ మంత్రిగారన్నారు ఆర్థికమంత్రి జోక్యం కల్గించుకొని, తాను నిటీవల ఫ్రెంచి ఫిలిం కంపెనీని చూశాననీ, అది అత్యంత ఆధునికమైనదనీ అన్నారు

కాటంగాకు చేరిన జెట్ విమానాలు

ఫ్రెంచిప్రభుత్వంచే దర్యాప్తు

పారిస్, ఫిబ్రవరి 17

బెల్జియం ప్రభుత్వానికి ఫ్రెంచి ప్రభుత్వం సప్లయిచేసిన జెట్ విమానాలు కాంగో విద్రోహి షోంబేకు చేరాయన్న వార్తపై అని ఎ ప్రదు ఏ పరిస్థితులలో ఆ విధంగా మళ్లించబడ్డాయో తెలుసుకొనేందుకు ఫ్రెంచి ప్రభుత్వం దర్యాప్తు చేయడానికి ఉపక్రమించిందని విదేశాంగశాఖ అధికారులు నేడిక్కడ చెప్పారు

ఈ దర్యాప్తును బెల్జియం ప్రభుత్వం అనుమతితోనే సాగిస్తున్నామని అన్నారు

"భాగా మాజిస్టర్" రకానికి చెందిన 45 విమానాలకు1958లోబెల్జియం ఆర్డరిచ్చింది ఇందులో 36 విమానాలు ఇప్పటికి బెల్జియం చేరాయి

పంచాయతీలకు ఇతోధికాధికారాలు

లభింపజేయాలని ఒక అనధికార సంఘ నివేధిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్‌లకూ ఇతోధిక అధికారాలు లభింపజేయాలని గ్రామాభివృద్ధికి సంబంధించిన స్వచ్ఛంద సంస్థల సంఘం (అనధికార సంఘం) వారు తమ నివేదికలో తెలియజేశారు ఈ సంఘం గత నవంబరులో రాజస్థాన్‌లోని ప్రజాతంత్ర వికేంద్రీకరణ పథకాలను పరిశీలించి ఈ నివేదికతయారు చేసింది

ఈ సంఘంలో మాజీ ప్రధానిశ్రీ సంఘసభ్యుడు శ్రీ ఆర్ శ పాటిల్, జి జి మెహతా, డాక్టర్ పాబాసే, కోదండరామిరెడ్డి, ధర్మపాల్ గారలు సభ్యులుగా వున్నారు

శ్రీ యస్ యన్ అరవాలా వాయకత్వాన అయిదుగురు సభ్యులతో కూడిన ఒక వాణిజ్య ప్రతినిధివర్గం మధ్య ఆసియా, తూర్పు ఆఫ్రికా దేశాల్లో అయిదువారాలపాటు పర్యటనకు తరలింది

ఇలియో ప్రభుత్వాన్నే అధికారంలో వుంచాలి

ఐరాస నియమించిన కాంగో సమాలోచనా సంఘం సిఫారసులు

ఐరాస, ఫిబ్రవరి 18

కాంగోలో జోసెఫ్ ఇలియో నాయకత్వాన కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమే అధికారంలో వుండాలని, అయితే ఆ ప్రభుత్వం నిజంగా జాతీయ మిశ్రమ ప్రభుత్వం కావడానికి తగినంతగా దాని ప్రాతిపదికను పూర్తిగా విస్తృత పరచాలనీ ఆఫ్రికా ఆసియా దేశాలతో కూడిన కాంగో సమాలోచనా సంఘం నేడు సిఫారసు చేసింది

ఈ సంఘంలో 11 నుండి సభ్యులున్నారు దీని నివేదికకోసం అందరూ ఆతృతతో ఎదురుచూస్తూ వున్నారు

కాంగో "ప్రాతిపదిక శాసనాన్ని" ప్రసుతానికి అట్టేపెట్టాలనీ, కాంగో జాతీయ పైన్యాన్ని రాజకీయ జీవితం నుండి విడగొట్టాలనీ, "ప్రాతిపదిక శాసనాన్ని" మార్చేనిర్ణయం తీసుకొనడానికి కాంగోలో అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఒక "శిఖరాగ్ర" సభ జరపాలనీ, ఇలాంటి సభ ఆ దేశపు రాజకీయ వ్యవస్థను లాభదాయకంగా మార్చడానికి అవసరమనీ యీ సమాలోచనా సంఘం కోరింది

ఇంతేగాక కాంగోలో అంతర్యుద్ధానికి దారితీసే సకల సైనికచర్యలను తక్షణం ఆపివేయాలనీ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, కాంగో పార్లమెంటును ఆలస్యంలేకుండా తిరిగి సమావేశపరచాలనీ కూడా సిఫారసు చేసింది

ఇక విశ్వరాజ్యసమితికి సంబంధించి సంతవరకు భద్రతాసంఘం, ఐరాస సర్వసభ్య సమావేశంచేసే తీర్మానాలకు గౌరవం చేకూర్చే సకల చర్యలను అమలుజరపాలని కోరింది ఈ తీర్మానాలలో కాంగో పోరాటంలో ఏ పక్షానికైనా సైనికంగానగాని, అందుకుఉపయోగపడ విధంగానగాని ఏదేశమూ సహాయం చేయరాదని కోరారు

కాంగోలోనూ, ఇతరచోట్లనూఅసలు జరుపుతున్న లేదా జరుపబోయేయుద్ధ సైనికచర్యలను వెంటనే ఆపించాలని కూడా కోరింది

ఇటీవలనే డిటెయిన్ చేయబడిన బ్రస్సర్ రాజా డిప్లొమాటిక్ అవసరమైన కారణాలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు తెలియజేసింది

కాంగోలో కమ్యూనిస్టుపార్టీ?

ఎలిజబెత్‌విల్లే, ఫిబ్రవరి 19

కాటంగాకు వెలుపల వున్న కాంగో నాయకులు అధికారయుత కాంగో కమ్యూనిస్టుపార్టీని బలపరచమని ఎలుపు నిచ్చారని కాటంగా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

ఈ కమ్యూనిస్టుపార్టీని షోంబేకు బద్ధశత్రువైన యూమా స్థాపించాడని ఆ ప్రకటనలో వుంది ఉత్తర కాటంగాలో మాజీ ప్రధాని లుముంబాకు అనుకూలురైన వారు షోంబే పాలనపై తిరుగుబాటు జరిపి స్వతంత్రాన్ని ప్రకటించుకున్న లువాలుబా ప్రాంత ప్రభుత్వంలో యూమా హోంమంత్రి ఈ ప్రభుత్వం గతమాసంలోనే ఏర్పడింది

ఈ విషయంగల టెలిగ్రాంలను స్టాన్లీవిల్లే, లియోపాల్డ్‌విల్లే తదితర ప్రాంతాలలోవున్న అధికారులకు యూమా పంపారని ఆ ప్రకటన తెలిపింది టెలిగ్రాం నకలు అని చెప్పబడుతున్న దానినికూడా ప్రకటించారు అయితే ఈ సందేశం తమ కేవిధంగా దొరికిందోమాత్రం చెప్పడానికి కాటంగా ప్రభుత్వ ప్రతినిధి నిరాకరించాడు

ఆ టెలిగ్రాం నకలులో షోంబే, కసవూబూ, శాలోంజీ ముతాబారు ప్రధాని లుముంబాను దారుణంగా చిత్రహింసల పాల్జేసి హత్య చేశారని వున్నది కాంగోను దాస్యబంధనాలలో [illegible] ఇరికించడానికి సామ్రాజ్యవాదులు ఈ ముఠావారికి ఆయుధాలు సరఫరా చేస్తున్నారని వున్నది

1962

డాక్టర్ వి యస్. కృష్ణ మృతిపట్ల పంజాబు యూనివర్శిటీ సంతాపం

చండీఘర్, ఫిబ్రవరి 18

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ వి యస్ కృష్ణ మరణానికి యూనివర్శిటీ అధ్యాపకులు విద్యార్థులు నిన్న సమావేశమై సంతాపం తెలియజేశారు పంజాబు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ పి జోషీ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు

రేడియో

మ గళవారం, ఫిబ్రవరి 21

శ 1882 ఫాల్గుణ 2

విజయవాడ

357 1 మీ [840 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు, స్వతంత్ర భారత జననీ దేశభక్తి గేయం, 6-40 భక్తి రంజని ఉపనిషద్ బ్రహ్మేంద్ర కీర్తనలు, 7-0 కె వా, 7-15 కె తిరుమలాచార్యులు వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హైద్రా), 1-0 పేరంటం-స్త్రీల కార్యక్రమం, 1-30 లలిత సంగీతము, 1-50 కె వా, 3-30 వాద్యసంగీతం, 8-45 ఉన్నతపాఠశాలలకు (హైద్రా), సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రా వా, 6-15 గ్రామస్థులకు, 7 0 కె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య నందిని [హైద్రా], 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-0 కె తిరుమలాచార్యులు వీణ, 8-30 కల్పలత శ్రోతలు కోరిన పాటలు 9-0 ఆం వా, 9-15 పునశ్చరణ, 9-30 హరికథ [హైద్రా], 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (ఎ)

405 4 మీ [740 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్ కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని 7-0 కె వా, 7-15 విజయహాడకలె, 7-45 సంగీత శిక్షణ 8-0 ఆం వా 8-15 హిం వా, 8 30 ప్రభాకాశీ ఖయాల్, మధ్యాహ్నము 12-30 కార్మికులకు డబ్బాసినీమా రూపకం 1-0 షేర్ జావూద్ కవ్వాలీ, 1-15 గోదావరి అంగార్కర్ గీత్, 1-30 [illegible] 2-10 ఉ వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 3-45 ఉన్నత పాఠశాలలకు సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 కన్నడ శ్రోతలకు 7-0 కె వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సాహిత్య నందిని ప్రారంభదశలో రచయితలు ఎదుర్కొన్న సమస్యలు - ప్రసంగం, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ], 7-50 విశ్వకీ సంసదియా పరంపరా అమ్మకీ సంసదియా ప్రసంగం [హిందీ] 8-0 శ్రోతలు కోరిన పాటలు, 8-30 పన్నాలాల్ ఘోష్ బాన్సురీ, 8 45 ప్రభాత్ కాశీ ఖయాల్ జైజైవంతి, 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 పన్నాలాల్ ఘోష్ భాన్సురీ, 10-0 ఖయాల్, 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (బి)

49 02 మీ [6120 కిలోహెర్జ్]

ఉదయం 6-30 హైద్రా కళలు 30 86 మీ [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-30 హైద్రా కళలు, 2-0 పర్వతనేని వీరయ్యచౌదరి, 3-45 హైద్రా కళలు

60 12 మీ [4990 కిలోహెర్జ్]

సాయంత్రం 6-0 హైద్రా కళలు, 6-15 గ్రామస్థులకు, 7-0 కె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హైద్రా కళలు, 7-45 క్లారినెట్ నిలయ విద్వాంసుడు, 8-0 హైద్రా కళలు, 9-15 వాద్యగోష్ఠి, 9-30 హరికథ కథకులు ముట్నూరి యజ్ఞనారాయణ శర్మ భాగవతార్, 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

211 8 మీ [1420 కిలోహెర్జ్]

ఉదయం 6-55 మంగళగానం, 7-0 కె వా, 7-15 సంగీతమంజరి, 7-30 మ ఎ కళలు, 8-0 ఆం వా

211 8 మీ [1420 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 మ ఎ కళలు, 1-0 భజ కీర్తనలు, 1-30 ఆం వా, 1-40 గాన మంజరి 1-50 కె వా, 2-0 మధుర గీతం, 2-10 మ ఎ కళలు

211 8 మీ [1420 కిలోహెర్జ్]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6-0 ఆం వా, 6-5 మ ఎ కళలు 6-15 కార్యక్రమ వివరణ [తమిళం], 6-20 కల్పకం రమణి, 7-0 కె వా, 7-15 ముఖ వీణ నిలయ విద్వాంసుడు 7-30 'తిట్టత్తిన్ సాధనై మక్కిల్ కల్వి - ప్రసంగం [తమిళము] 7-45 మ ఎ కళలు 9-0 ఆం వా, 9-15 దండనై నాటిక [తమిళం] 9-30 మ ఎ కళలు, 10-30 ప్రసార సమాప్తి

ప్రావిడెంటు ఫండు స్కీముక్రింద బొగ్గుకార్మికులకు సహాయం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

బొగ్గుగని కార్మికులకు ప్రావిడెంటు ఫండు పథకం క్రింద ప్రభుత్వం చేసే సహాయాన్ని 6¼ నుండి 8⅓ శాతానికి పెంచాలంటూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె కె వారియర్ ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని లోక్‌సభలో నేడు తిరస్కరించింది

బొగ్గుగనుల్లో పనిచేసే మూడులక్షల యాభై వేలమంది కార్మికుల మూల వేతనాలు గతంలో చాల తక్కువగా వున్నాయనీ, పనినుండి విరమించుకొనేప్పుడు ప్రావిడెంటు ఫండు పథకంక్రింద వచ్చే ధనంచాలస్వల్పంగా వుండి వారి కెలాంటి ప్రయోజనకారి గాను వుండడంలేదనీ తన ప్రసంగంలో శ్రీ వారియర్ స్పష్టం చేశారు సహాయాన్ని పెంచాలని ప్రభుత్వం నియమించిన సంఘమే అంతకుముందు సిఫార్సు చేసిందని కూడ శ్రీ వారియర్ ఉదాహరించారు

కాంగ్రెసు సభ్యులు డాక్టరు జి యస్ మేస్కోటే, ప్రజా సోషలిస్టు సభ్యులు శ్రీ నాథ్ పాయ్, స్వతంత్రపార్టీ సభ్యులు ఆచార్య యన్ జి రంగా, స్వతంత్ర సభ్యులు శ్రీ యస్ యం బెనర్జీ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ విరల్ రావు, ఇలియాస్ గారలు తీర్మానాన్ని బలపరచారు

కాని కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యల్ యన్ మిశ్రా తీర్మానంపై ప్రసంగించిన మీదట సభ్యులు తీర్మానాన్ని తిరస్కరించారు

ఈ సూచనను రచ్చే సెలలో సమావేశంకానున్న బొగ్గుగనుల పారిశ్రామిక సంఘం పరిశీలిస్తుందని శ్రీ మిశ్రా ప్రకటించారు ప్రావిడెంటు ఫండు సహాయం పెంచాలన్న కోర్కెకు ప్రభుత్వం సానుభూతితో వున్నదని మంత్రి అన్నారు

అయితే దీని ప్రభావం మొత్తం పరిశ్రమమీద ఎలా వుంటుందో పరిశీలించవలసి వుంటుందని ఆయన అన్నారు సహాయం పెంచితే దాని ప్రభావం బొగ్గు ధరపై పడుతుందనీ, తద్వారా యితర పరిశ్రమలమీదకూడ దాని ప్రభావం వుంటుందనీ మంత్రి సమాధానం చెప్పారు

జైసాల్మేర్ నూనె అన్వేషణలో విదేశ కంపెనీల ఆసక్తి

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

మూడవ ప్రణాళికా కాలంలో రాజస్థాన్‌లోని జైసాల్మేర్ ప్రాంతంలో నూనె పరిశోధనను తీవ్రంగా సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని గనుల, ఇంధనాలశాఖా మంత్రి శ్రీ కె డి మాళవీయ నేడు లోక్‌సభలో తెలియజేశారు స్టాండర్డు వ్యాక్యూం కంపెనీకి అమెరికా కంపెనీ, ఒక ఫ్రెంచి కంపెనీ ఈ ప్రాంతంలో నూనె అన్వేషణకు ఆసక్తికనపరుస్తున్నాయని ఆయన చెప్పారు

"ఏమరతులపై నూనెపరిశోధనసాగించాలంటే స్టాండర్డు వ్యాక్యూం కంపెనికి భారత ప్రభుత్వం తెలియజేసింది వారి జవాబులకోసం యెదురుచూస్తున్నాం స్టాండర్డు వ్యాక్యూంతాని, ఇంకొక కంపెనీగాని ముందుకురాకపోతే నూనె, సహజవాయువు కమిషన్ జైసాల్మేర్ ప్రాంతంలో నూనె పరిశోధనను తీవ్రతరం చేయడానికి చర్యలు తీసుకొంటుంది" అని శ్రీ మాళవీయ అన్నారు

పాకిస్తానునుంచి మురుగు వాయువును కొనే ప్రతిపాదనను ప్రభుత్వం వదలుకోలేదు ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉంది ఈ విషయమై చర్చించడానికి పాకిస్తాను ప్రభుత్వం త్వరలో భారతదేశానికి ఒక అధికారబృందాన్ని పంపవచ్చు

ఆకాశ సరిహద్దుల ఉల్లంఘన

ఈసుధ్య భారత ఆకాశ సరిహద్దుల ఉల్లంఘన రెండుసార్లుజరిగినవిషయమై వైనాప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలిపిన నిరసనకు జవాబు రాలేదని ఒక ప్రశ్నకు జవాబుగా రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ అన్నారు నవంబరు 18 న పీకింగ్‌లోనూ, డిసెంబరు 4 న ఉత్తర ప్రదేశ్‌లోనూ విమానాలు సరిహద్దులను ఉల్లంఘించాయని చెప్పారు భారత ఆకాశ సరిహద్దులను ఉల్లంఘించవలదని క్రింది అధికారులకు ఆదేశాలివ్వవలసిందిగాను, అట్టి ఉల్లంఘనలు తీవ్రమైన పరిమాణాలకు దాటితియగవలసి, వైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియజేసిందని శ్రీ మేనన్ అన్నారు

తుభూభాగాన్ని అతిక్రమించినట్లు వైనా విమానాలు కనిపెట్టి వాటిని భారత దేశం కూల్చివేయ వచ్చునని వైనా ప్రధానిచెప్పి ఉండగా వైనాకు నిరసన తెలపడంలో అర్థమేమిటని శ్రీ యస్ జి గోరే (పి యస్ పి) ప్రశ్నించారు

ప్రధాని నెహ్రూ ఇలా సమాధానం చెప్పారు "అనేక ప్రయోజనాల కోసం నిరసనలు తెలుపుతాం దేని కోసమూ కాకపోతే రికార్డులలోకి ఎక్కించడంకోసమే వాటిని చేస్తాము భారతదేశం ఈశాన్యమూలలో ఎగిరిన విమానాలు తమవి కావని అని ఇంకొక దేశానికి చెందిన వకేందుకు తరు వద్ద ఋజువు వున్నదని కూడా చైనావారు చెప్పారు ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోకాని, ఉత్తర ప్రదేశ్ ప్రాంతంలోకాని భారతదేశం విమానాలు ఆ ప్రాంతంలో ఎగురుతూ వుంటే తప్ప ఎవరి విమానాలు భారత ఆకాశ సరిహద్దులను ఉల్లంఘించినదీకనుగొనడం సాధ్యంకాదు సరిహద్దులను ఉల్లంఘించే విమానాలు సాధారణంగా పెద్ద ఎత్తున ఎగురుతాయి

సరిహద్దు ప్రాంతాలపై విమానాలు ఎగిరి వ్వడు అని భారత విమానాలు కావని స్థిరపడిన తరువాత అవి విదేశ విమానాలని భావిస్తాం కానీ ఖచ్చితంగా అవి ఎవరివో చెప్పడం సాధ్యం కాదు

భారతదేశం ఈశాన్య మూలకు సంబంధించినంత వరకు చైనావికాని విమానాలు భారత ఆకాశ సరిహద్దులను ఉల్లంఘించే అవకాశంఉంది కానీ ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో అట్టి అవకాశం లేదు అంచేత అవి చైనా విమానాలనే మన భావన" అని శ్రీ నెహ్రూ అన్నారు

సరిహద్దులరక్షణకు ప్రభుత్వం ఏమి చేస్తున్నదని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించగా ప్రపంచంలో మిక్కిలి శక్తివంతమైన దేశం కూడా నూటికి మూడుపాళ్లు రక్షణ ఇవ్వలేదని ప్రధాని సమాధానం ఇచ్చారు

గూఢచారి కేసులలో సంబంధమున్నవారి పేర్లు బైటపెడ్డడానికి నిరాకరణ

[illegible] అధికారులు ఏ దౌత్యకార్యాలయాలకు, విదేశ సంస్థలకు చెందినవారో తెలియజేయాలనే కొంతమంది కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యుల కోర్కెను హోం మంత్రి పండిట్ పంత్ నిరాకరించారు

ఈ కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నాయని, పేర్లను ఈ దశలో ప్రజా ప్రయోజనాలదృష్ట్యా బైటపెట్టడం సాధ్యంకాదని పండిట్ పంత్ అన్నారు రహస్య పత్రాలలోని సమాచారం కొంత మంది విదేశ దౌత్య కార్యాలయం ఉద్యోగులకు, ఒక విదేశ సంస్థకు అందజేసిన నాలుగు సందర్భాలు ఈసుధ్య ప్రభుత్వదృష్టికి వచ్చాయని అంతకుముందు ఆయన చెప్పారు

జూనియర్ ప్రభుత్వ అధికారులు ఆరుగురితో సహా ఎనమండుగురుఅరెస్టు చేయబడ్డారని అన్నారు పత్రాలు ఏవీ పోయినట్లు కనిపించలేదని అన్నారు నాలుగుకేసులలోను రెండు కేసుల దర్యాప్తు పూర్తి అయిందని అన్నారు ప్రెసిడెంటిస్ డిటెన్షన్ చట్టం క్రింద నలుగురు వ్యక్తులు నిర్బంధించబడ్డారనీ, మిగతా రెండు కేసులలో దర్యాప్తు సాగుతున్నదని పండిట్ పంత్ చెప్పారు

రాజకీయ కారణాలవలన శ్రీమతి ఎలెన్ రాయ్ హత్య జరిగిందనిసూచించే ఆధారాలేమీలేవని పండిట్ పంత్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు హత్య దర్యాప్తులో ఉత్తరప్రదేశ్ పోలీసులకు కేంద్ర ఇంటెలిజన్సుబ్యూరోతోడ్పడుతున్నదనీ, నిందితులు అరెస్టయినారనీ కూడా ఆయన తెలియజేశారు

బ్యాంకుల విలీనం

ప్రభుత్వ బ్యాంకును లాహోర్ నేషనల్ బ్యాంకుతోను, ఇండోర్ కమర్షియల్ బ్యాంకును పంజాబ్ నేషనల్ బ్యాంకుతోను, న్యూసిటిజన్ బ్యాంకును బ్యాంకు ఆఫ్ బరోడాతోనూ, బ్యాంకు ఆఫ్ నాగపూర్‌ను బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రతోనూ కలిపివేసే ప్రతిపాదనలు పూర్తి అయ్యాయని త్వరలో వీటిని ఆమోదిస్తామని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తెలియజేశారు

కేథలిక్ బ్యాంకు ఆఫ్ ఇండియా భవిష్యత్తు త్వరలో నిర్ణయించబడుతుందని ఆయన తెలియజేశారు

ఆలీఘర్ విశ్వవిద్యాలయం అధికారులు అక్రమచర్యలు జరిపారట్లు వచ్చిన ఆరోపణలపై ఆలీఘర్ విశ్వవిద్యాలయందర్యాప్తుసంఘం సమర్పించిన నివేదికను చర్చించడానికి స్పీకరు శ్రీఅనంతశయనం అయ్యంగార్ అంగీకరించారు

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ కలకత్తా రాక సందర్భంలో తొమ్మిదిరుండి లోహియా పార్టీ సభ్యులను పోలీసులు అరెస్టుచేశారు,

కాంగో నాయకుడు లుముంబా ఖూనీకి ఆంధ్రుల సంతాపం

హంతకులను శిక్షించాలని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16

కాంగో మహానాయకుడు పాట్రిస్ లుముంబా హత్యపట్ల ఆంధ్రులు తమ తీరని దుఃఖాన్ని ప్రకటించారు దోషులను శిక్షించాలనారారు బెల్జియం, అమెరికా, బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదుల్ని నిరసించారు

లుముంబా మరణంపట్ల ఈక్రింది సంఘాలు-సంస్థలు తమ తీరని దుఃఖం ప్రకటించి, విరాసకార్యదర్శి వీరు రెడ్డి రాజీనామా ఇవ్వాలని కోరుతూ తీర్మానాలు చేశారు రాజకీయ భేదాభిప్రాయాలుచేకుండా తమ సంతాపాన్ని వ్యక్తిపరచారు. గిడెంగా ప్రభుత్వాన్ని గుర్తించాలనికూడా పలుసంస్థలు తీర్మానించాయి

ఏలూరు

ఏలూరుపట్టణంలో కార్మికసంఘాలు సర్వోదయ నాయకులు శ్రీ దుగ్గిరాల రాజశేఖరరావుగారి అధ్యక్షతను 'కళాక్షేత్రం'లో 15 వ బహిరంగసభ జరిపారు స్థానిక కళాశాల అర్థశాస్త్రోపన్యాసకులు శ్రీ ఎం రామకృష్ణారెడ్డి, కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ ఎ సర్వేశ్వరరావుగార్లు ఉపన్యసించారు

సత్తెనపల్లి

సత్తెనపల్లిలో కాంగ్రెసు, జనసంఘం, కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో సంతాప తీర్మానంచేశారు డా॥ చతుర్వేదుల సీతారామశాస్త్రి గారు అధ్యక్షత వహించారు

కత్తవపాడు

పెనుగొండ బ్లాకు కత్తవపాడు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీ గంటా పెద్దకాపుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

పాలకొల్లు

పాలకొల్లు పట్టణ కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీల ఆధ్వర్యాన 15 న బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ [illegible]

ఖమ్మం

ఖమ్మం పట్టణంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల తరఫున 15 న సంతాపసభ జరిగింది, మున్సిపల్ కౌన్సిల్ వైస్ఛైర్మన్ శ్రీ సెట్లా శేషగిరిరావుగారు అధ్యక్షతవహించారు.

లుముంబా హంతకులను శిక్షించాలనీ, బెల్జియం సామ్రాజ్యవాదుల వలస విధానాన్ని అరికట్టాలనీ కోరుతూ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ కూడా ఒక తీర్మానం చేసింది

శ్రీ వాణీయువజన నాట్యమండలి, ఖమ్మం ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీలుకూడాఇలాగేతీర్మానించాయి.

ఇంకొల్లులో హర్తాళ్

కాంగో ప్రధాని హత్యకు నిరసనగా బాపట్ల తాలూకా ఇంకొల్లు గ్రామ కమ్యూనిస్టు కమిటీ ఎలుపు సందుకొని కిల్లీపాపులు, కనకప్పకొట్లు, పాపులు మున్నగునవి మూసివేసి హర్తాళ్ జరిపారు

ఇంకా క్రింది సంస్థలవారు తీర్మానించారు

కిర్నూలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ, విజయవాడ విజయాట్యుటోరియల్ కాలేజీ, గుంటూరు బాపూజీ యువజన నాట్యమండలి, మంచిర్యాల కమ్యూనిస్టు కమిటీ

మార్కాపురం బార్ అసోసియేషన్, సామర్లకోట, భాస్కర విద్యాలయం, కర్నూలుజిల్లా కంభం ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ (వీరు తమ తీర్మానాలను ప్రధానికి, ఢిల్లీలోని అమెరికన్ రాయబారికి, సోవియట్ రాయబారికి పంపారు), నెల్లూరు పట్టణకమ్యూనిస్టు కార్యాలయంలో జరిగిన కార్మిక సమావేశం, వరంగల్ జిల్లా నర్సంపేట బ్లాకు కమ్యూనిస్టు కమిటీ, తెనాలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్యసమావేశం ఖమ్మం ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ,

అనకాపల్లి ఆవఖండం

పైరుపంట నీటముంపు

రు 5 లక్షల పంట నీటిపాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 17

విశాఖజిల్లా అనకాపల్లి తాలూకా ఆవఖండంలో 11 వ తేది రాత్రి పడిన కొచ్చు వర్షం మూలంగా సుమారు ఎనిమిది వందల ఎకరములలోని రెండు లక్షల రూపాయల విలువగల ఉల్లి, నువ్వులు, బీర, దొండ మొదలగు పైరుపంట, ఇరువైవేల రూపాయలు విలువగల గడ్డివాములు నీటమునిగాయి తోటాడ తీలపుపు తెరవకుండుటచే ఈనష్టం జరిగింది

తీలపు తెరవవలసినదని ఆవఖండం లోని కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, భారతీయ జన సంఘం

రాష్ట్రాల మేరకు గుర్తించబడిన పార్టీలు పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంట్, ప్రజాపార్టీ (ఆంధ్ర, మహారాష్ట్రాలలో), పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ (ఆంధ్ర, మహారాష్ట్రాలలో), జనతాపార్టీ, జార్ఖండ్‌పార్టీ (బీహార్ లో), యునైటెడ్ ఇండిపెండెంటుఫ్రంట్ (హిమాచలప్రదేశ్), ముస్లింలీగు (కేరళ), హిందూమహాసభ (మధ్యప్రదేశ్, ఢిల్లీ), ద్రవిడమున్నేత్ర కజగం (మద్రాసు), లోక్ సేవాసంఘం (మైసూరు), గణతంత్ర పరిషత్ (ఒరిస్సా), రాజరాజ్య పరిషత్ (రాజస్థాన్), సోషలిస్టు పార్టీ (ఉత్తర ప్రదేశ్, మణిపూర్) ఫార్వార్డుబ్లాక్-మార్క్సిస్టు (పశ్చిమ బెంగాల్)

ఎన్నికలఖర్చుల లెక్కలను తయారు చేయడం చిక్కులతో కూడిన పనని, ఖర్చుపెట్టదగిన మొత్తాన్ని యింకా కొంచెం హెచ్చించాలనీ సమావేశంలో ప్రతినిధులు సూచించారు

ఎన్నికలసభల సంఖ్యను తగ్గించడం ద్వారా ఎన్నికల ఖర్చును తగ్గించవచ్చునే సూచనను ఏ పార్టీ ప్రతినిధీ బలపరచలేదు

కాండిడేట్లను ఉపయోగించుకోడానికి స్థానికంగా హెచ్చు అవకాశాలు వుండాలనీ, లైసెన్సులను ఎన్నికల కాలంలో స్వేచ్ఛగా యివ్వాలనీ, ఎలాంటి పక్షపాతి వైఖరి కూడదనీ ప్రతినిధులంతా చెప్పారు

పోలింగ్ దినానికి 24 గంటల ముందునుండి బహిరంగసభలు జరపడానికి అవకాశం లేకుండా ఎన్నికల చట్టాన్ని సవరించాలనికూడా సూచనలు వచ్చాయి (ప్రస్తుతం పోలింగ్ దినాన సభలు పెట్టరాదని నిబంధన వుంది) అలాగే పోలింగ్ దినానికి ఒక రోజు ముందుగానే కల్లు దుకాణాలు మూసివేయాలనికూడా సూచించారు

ఈ సూచన లన్నింటినీ రాష్ట్రప్రభుత్వాలకు పంపగలమని చీఫ్ కమిషనర్ వాగ్దానం చేశారు

రేడియో ప్రసార కార్యక్రమాలను కలుగజేయాలని ఏ ఒక్క పార్టీ కోరలేదు

మార్కింగ్ పద్ధతిని అన్ని పార్టీలు అంగీకరించాయి

వచ్చే ఎన్నికల్లో రెండు బ్యాలెట్ కాగితాలు ఉపయోగించబడతాయి రెండూ వేరువేరు రంగుల్లోవుంటాయి ఒకటి శాసనసభకు, మరొకటి పార్లమెంటుకు వోటరుకు రెండింటినీ ఒకే సారి యిస్తారు రహస్య గదిలోకి వెళ్ళి వోటు మార్కుచేసుకొన్న తరువాత రెండింటినీ ఆఫీసరు ముందున్న ఒకే పెట్టెలోనే వేస్తారు పార్లమెంటుకు, శాసనసభకు వేరువేరు రంగు బ్యాలెట్ కాగితాలు వుంటాయి గాబట్టి ఆ తరువాత లెక్కించేటప్పుడు వాటిని వేరు చేసుకోవడం సులభంగానే వుండగలదు

ఈసారి జరిగే జనరల్ ఎన్నికలు దేశమంతటా ఒకేసారి జరుగగలవని ఎన్నికల కమిషనర్ సమావేశంలోపార్టీలప్రతినిధులకు చెప్పారు పోలింగ్‌ను అయిదురోజుల్లో పూర్తి చేసి, ఆ తరువాత మూడురోజుల్లోనూ ఫలితాలను ప్రకటిస్తారు అంటే మొత్తం ఎన్నికల కార్యక్రమం ఒక ఆదివారం వాడు ప్రారంభమై మళ్లీ వచ్చే ఆదివారానికి పూర్తికాగలదు

కాంగోలో బిరాస పాత్రపై నెహ్రూ అస్పష్ట వైఖరి

రాజ్యసభలో సభ్యునివిమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

కాంగో ప్రధాని లుముంబా హత్యానంతరం ఆ దేశంలో బిరాస ఏమిచేయవలసి ఉన్నదో ప్రధాని నెహ్రూ స్పష్టపరచనందుకు రాజ్యసభలో స్వతంత్రసభ్యుడు శ్రీ సుధీర్ ఘోష్ విమర్శించారు.

నేడు రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగం పైన పునఃప్రారంభమైన చర్చలో పాల్గొంటూ శ్రీ ఘోష్ ఇలా అన్నారు "లుముంబా రాజకీయహత్య పట్ల బుద్ధిగుంతులైన అందరి హృదయములలోనే ప్రధాని దిగ్భ్రాంతి చెందారు కాగా, బిరాస సాత్వికపాత్రతకు సంబంధించినంతవరకు [illegible] బిరాస ఏమి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారో ఖచ్చితమైన మాటలలో చెప్పి ఉండవలసింది"

శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ (కాం) భారతదేశ విదేశాంగవిధానం వాస్తవికంగానూ, దేశప్రయోజనాలకు అనుగుణంగానూ ఉన్నది

శ్రీ ఎ యస్ కురేశీ (సోషలిస్టు) ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికాదేశాలవంటి చిన్న దేశాలతో తృతీయ ప్రపంచ కూటమిని ప్రధాని నెహ్రూ ఏర్పరచాలి గ్రామ పంచాయతీలు, గ్రామసభలు మరింత సమర్థవంతం కావటానికి వాటికి తగిన అధికారం ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరం

శ్రీ బి యస్ భార్గవా (కాం) భారత చైనా సరిహద్దు వివాదంపైన ప్రజలు ఆవేశపూరితులు కాకూడదు ఈపరీక్షా సమయంలో అన్ని రాజకీయపార్టీలు ఏకీకరంతో మాట్లాడి ప్రభుత్వానికి బలం చేకూర్చాలి

శ్రీ ఎ యస్ సర్దూ (కాం): కాంగోలో భారతదేశం తన బాధ్యతలను విడనాడరాదు కాని బిరాస ఇతోధికమైన చొరవను ప్రదర్శించాలని భారతదేశం పట్టుబట్టాలి

భారతదేశంపై చైనా అతిక్రమణలు జరపడం ఆందోళనకరంగా ఉంది, బిరా విరాసలో చైనా ప్రవేశాన్ని బలపరచే విధానాన్ని భారతదేశం కొనసాగించాలి

శ్రీ బిశేష్ రాయ్ (స్వ) రాష్ట్రపతి ప్రసంగంలో అస్సాం దుర్ఘటనల ప్రస్తావన లేకపోవడం విచారకరం పాకిస్తానును సంతృప్తిపరచే విధానాన్ని భారతదేశం అవలంబించడం శ్రేయోదాయకం కాదు

శ్రీ పి సి మిత్ర (కాం) భారతదేశంపై పెకింగ్ రేడియో చేస్తున్న ప్రచారాన్ని భారత ప్రభుత్వం గట్టిగా ఎదుర్కొనాలని భావిస్తున్నాను

శ్రీ వైరాగిదివ్యేదీ (స్వ) పంచవర్ష ప్రణాళిక రూపొందించిన అభివృద్ధి రేటు సంతృప్తికరంగాలేదు పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి

ఆంధ్రకు పెద్ద ప్రాజెక్టుల నిరాకరణ

శ్రీ చెన్నారెడ్డి (కాం) రెండు ప్రణాళికలలోకూడా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఏ ఒక్క పెద్దప్రాజెక్టునూ ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వలేదు

శ్రీ గురుదేవ్ (కాం) చైనాతో వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనే అన్ని మార్గాలను భారతదేశం వెదకాలని భావిస్తున్నాను కాగా, అదే సమయంలో దేశం సైనికంగా సమాయత్తం కావాలి

శ్రీ గోవిందరెడ్డి (కాం) పాకిస్తాన్‌కు చైనా చేసిన ప్రతిపాదనలు భారతదేశం అనుమానాలను ధ్రువీకరించాయి నిరహళంలో నివాస మేర్పరచుకొన్న భారతీయుల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి

దేశావసరాలకు తగినట్టుగా ఉత్పత్తి జరగలేదు

శ్రీయం యం మెహతా (కాం) వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెరుగుదల దేశం అవసరాలకు అనుగుణంగాలేదు ఏ ఏటి కాయేడు పెరుగుతున్న జనాభాను అరికట్టడానికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలి

శ్రీ అర్జున్ అరోరా రైల్వేలకు, బొగ్గుమంత్రిత్వశాఖకుమధ్య వివాదము ఏర్పడినందువల్ల నేడు తూర్పుభారతదేశంలో బొగ్గుకొరత ఏర్పడిందని సభవారిదృష్టికి తెస్తున్నాను నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాపంటి ప్రజా సౌకర్య శాఖలలోని కార్మికుల స్థితి గతులను మెరుగు పరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను

డా॥ ఎ యస్ బోస్: (పి యస్ పి) సంతృప్తి పరచడం ద్వారా శాంతిఅనే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నది అంచేత స్వాతంత్ర్యంలభించిన 18 ఏళ్ల అనంతరంకూడా భారత భూభాగాలు మూడు విదేశ రాజ్యాల - పోర్చుగలు, పాకిస్తాను, చైనా - ఆక్రమణ క్రింద ఉన్నాయి పాకిస్తానుతో చేసుకొన్న శాంతిసంధి ఒడంబడికలలోను, సరిహద్దు ఒప్పందాలలోను భారతదేశం పెద్ద త్యాగాలనుచేసింది కాని పాకిస్తాను "ఆజాద్ కాశ్మీర్" సరిహద్దుల నిర్ణయానికి చైనాతో ఒప్పందానికై ప్రయత్నిస్తున్నది

దేశంలో పిచ్చిన్నకరధోరణులుప్రబలడానికి బాధ్యత ప్రభుత్వానిదే ప్రజల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోవడమే కాదు అస్సాం, జబల్పూరులలోవలె దౌర్జన్యం తలఎత్తినప్పుడుకూడా గట్టిగా వ్యవహరించదు

బ్రిటిష్ రాణి రాకపట్ల ప్రభుత్వ వ్యామోహం

భారత దేశానికి బ్రిటిషురాణి ఎలిజబెత్ రాకసందర్భంలో ప్రభుత్వం వెర్రి ఆవహించినట్లుగా వ్యవహరించింది అమెరికా, సోవియట్ యూనియన్ దేశాధినేతలు మనదేశానికి వచ్చినప్పుడు ఇటువంటి పిచ్చిధోరణి మనకుఎక్కడ కనిపించలేదు రాణి శాసనాల్లో దేశాలకుకూడా అధిపతి అని బ్రిటిషువారు వ్రాయడం సంబంధాల మంచితో భారత దేశానికి విజ్ఞప్తి చేయడమే ఇందుకు [illegible] మహాత్మా [illegible] ఆశయాలకు బద్ధమైన దేశంలో పులులను, మృగాలను, పక్షులను వేటాడటంసమంజసంగాలేదు ఆశ్చర్యమేమంటే గాంధీని కన్న దేశంలో బ్రిటిషు పత్రికా ప్రపంచం ఇందుకు నిరసనతెలపడం మహారాజులు, నవాబులుపులివేటలను ఏర్పరచి

సోంపేట పట్టణంలో ఘోర అగ్నిప్రమాదం

వెయ్యి ఇళ్లు దగ్ధం; పదిలక్షల ఆస్తినష్టం; మూడు ప్రాణాలు బలి

సోంపేట, ఫిబ్రవరి 18

శ్రీకాకుళం జిల్లా సోంపేట పట్టణంలో నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు అగ్నిప్రమాదం సంభవించి వెయ్యి గృహాలు దగ్ధమైపోయాయి దాదాపు పది లక్షల రూపాయలవిలువ చేసే నష్టం సంభవించిందని అంచనా ముగ్గురు వ్యక్తులు మరణించారు

సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

అగ్ని ప్రమాదంలో నష్టపడిన కుటుంబాలకు వెంటనే తగినసహాయం చేయాలనిప్రభుత్వానికి,మానవకారుణ్య సంఘాలకు, దయార్ద్రహృదయ ప్రజలకు సోంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ గరాని పద్మనాభరావు గారు విజ్ఞప్తి చేశారు

సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టరుకు సోంపేట మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సాన వీరభద్రరావు గారు విజ్ఞప్తి చేశారు

రాజధానిలో నేరాల పెరుగుదల

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

పోలీసుశాఖ తెలిపిన సంఖ్యా వివరాలనుబట్టి రాజధానిలో నేరాల సంఖ్య హెచ్చుతూంది

ఎక్సైజు చట్టం క్రింద గత వారం 425 కేసులను పోలీసులు రిజిస్టరు చేశారు అంతక్రితం నెలకుసగటున 150 కేసులు ఉండేవి

వ్యభిచార నేరంక్రింద అంత క్రితం నెలకుసగటున 50 కేసులుంటే గత నెల 129 కేసులను రిజిస్టరు చేశారు జూదం నేరాలు ఇంత క్రితం నెలకు సగటున 80ఉంటే గతనెల268కేసులు పట్టుబడ్డాయి

విద్యార్థులను అల్లరిచేసే యువకులపై కేసులు ఇదివరలో 80 ఉంటే గతనెల 180 కేసులు పట్టుబడ్డాయి [illegible] పోలీసులు తీవ్రచర్యలు అవలంబిస్తున్నారు పడుపు వృత్తి స్త్రీలను తీసుకొని వచ్చి వారి జాబితాలను తయారు చేస్తున్నారు అనేక హోటళ్లు, పానశాలలు ఇంగుకు కేంద్రాలుగా ఉంటున్నట్లు కనబడుతూంది

చెరకు బిల్లుపై పరిశీలన కమిటీ విచారణ

పర్యటన కార్యక్రమం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

చెరకు కొనుగోలు, సరఫరా క్రమబద్ధం బిల్లుపై ఉభయ సభల సంయుక్త పరిశీలన కమిటీ విచారణ జరుపుటకుగాను వివిధ ప్రాంతాలలో పర్యటించుతూంది ఆయా ప్రాంతాలలో సాక్ష్యం యివ్వవలచినవారు, మెమొరాండాలు సమర్పించదలచిన వారు ఆయా తేదీలలో ఆయా ప్రాంతాలకు హాజరుకావచ్చును పర్యటన ఈ విధంగా ఉంటుంది

మార్చి 12 నిజాం పంచదార మిల్లు బోధన్, ఏప్రిల్ 4 తహశీల్దార్ ఆఫీసు బొబ్బిలి, ఏప్రిల్ 5 మున్సిపల్ ఆఫీసు అనకాపల్లి, ఏప్రిల్ 6 ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీ, ఏప్రిల్ 12 తణుకు తహశీల్దార్ ఆఫీసు, ఏప్రిల్ 21 పిఠాపురం తహశీల్దార్ ఆఫీసు

ఎం. పి. మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

లోకసభలోని, ఒరిస్సాకు చెందిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఉమాచరణ్ పట్నాయక్ నేడెక్కడ మరణించారు ఈయన వయస్సు 59 సంవత్సరాలు

కాన్పూరులో బొగ్గు కొరత

పర్మిట్లు రద్దు

కాన్పూరు, ఫిబ్రవరి 16

కాన్పూరులో అతితీవ్రంగా బొగ్గు, కోక్ కొరత ఏర్పడింది జనవరి 17 తరువాత ఇక్కడకు అసలు బొగ్గు, కోక్ రాలేదు ఇళ్లలో ఉపయోగించుకోవానికి రోజుకు 8 వేల టన్నులు కోక్ కావాలి కాని ఒక్క టన్నులు కూడా లభించడంలేదు అందుచేత అధికారులు ప్రజలకు పర్మిట్లు యివ్వకుండా ఆపుచేస్తున్నారు ఆస్పత్రులకు యితర అత్యావసర పనులకు మాత్రం యిస్తున్నారు

కమ్యూనిస్టు పార్టీ సూచన

(1వ పేజీ తరువాయి)

బట్టి భారతదేశ వాదన బలమైనదిగా భారత ప్రజలు నమ్మడానికి దారి తీస్తోందని ఆ తీర్మానం చెప్పింది అలాగే చైనా అధికారులు తమ వాదనలను నిరూపించడానికి బృహత్తర సమాచారాన్ని సేకరించారనీ, ఈ సమాచారాల ఆధారంగా చైనాకారు భారతదేశ వాదనలోని బలాన్ని నిరాకరిస్తున్నారనీ తీర్మానం చెప్పింది

తీర్మాన పూర్తిపాఠం

తీర్మాన పూర్తిపాఠంలోని ప్రధానాంశాలు

"భారత-చైనా అధికారుల సంభాషణల్లో ఏర్పడ్డ ప్రతిష్టంభనను, రాజకీయ ప్రాతిపదికపై ప్రత్యక్ష సంప్రతింపుల ద్వారా మాత్రమే తొలగించవచ్చు ఏమంటే ఉభయ ప్రభుత్వాలూ వివాదాలకు పరస్పర సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకునే పద్ధతికి కట్టుబడివున్నాయి కాబట్టి పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంతో సహా మొత్తం జమ్మూ - కాశ్మీర్ అంతా భారత యూనియన్‌లో అంతర్భాగమే అందువల్ల పాకిస్తాన్ ఆక్రమిత భూ భాగంలోని ఏ ప్రాంత సరిహద్దు సమస్యా పరిష్కారానికైనాసరే ఏ దేశంతోనూ ఎటువంటి సంప్రతింపులకు దిగడానికి పాకిస్తాన్‌కు ఎట్టిధ మైన న్యాయ ప్రతిపత్తీ లేదు ఈ విషయంలో పాకిస్తాన్ తో ఏ దేశమూ సంప్రతింపులకు పూనుకోరాదు ఎందుచేతనంటే అలా పూనుకున్నట్లయితే, ఆక్రమిత జమ్మూ - కాశ్మీర్‌ను పాకిస్తాన్ భూభాగంలో భాగంగా గుర్తించినట్లవుతుంది కాబట్టి

"తన ఉత్తర సరిహద్దుల విషయమై చైనాతో ప్రతిష్టంభన సమస్యపైనైనా సరే సంప్రతింపులు [illegible] కారాన్ని భూటాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి యిచ్చివుంది ఈ పక్షాన భూటాన్ ఉత్తర సరిహద్దులపై గూర్చిన అన్ని సంప్రతింపులూ భారత ప్రభుత్వం ద్వారానే జరగాలి భారత ప్రభుత్వానికి దఖలుపడ్డ అధికారాలు భూటాన్ స్వాతంత్ర్యానికి అనుగుణంగానూ, శాంతి - ఇరుగు పొరుగు సుహృద్భావ ప్రయోజనాల దృష్ట్యాను వినియోగింప బడగలవనే భావించబడుతోంది ఉభయ ప్రభుత్వాలకు చెందిన విభిన్న నివేదికలలో వ్యక్తమైన విభిన్నాభిప్రాయాలు ఎలా వున్నప్పటికీ ఉత్తరోత్తరా సంప్రతింపులకు అవకాశం లేకపోలేదనీ, సరిహద్దు సమస్య సంతృప్తికరంగా పరిష్కరింపబడగలదనీ పార్లమెంటు ప్రసంగంలో రాష్ట్రపతి, ప్రధాన మంత్రీ ఆశనూ, వాంఛనూ వెలిబుచ్చినందుకు జాతీయ సమితి హర్షిస్తోంది

"ఆసియా - ఆఫ్రికా సమైక్యత, ప్రపంచశాంతి పరిరక్షణ, బలగ వ్యతిరేక పోరాటం, భారత - చైనా దేశాలఅభివృద్ధిని పెంపొందించుకోవడం మొదలైన ప్రధాన రాజకీయ ఆలోచనలను (ఇవే విఖ్యాతి గాంచిన పంచశీల సూత్రాలకుప్రాతిపదిక)దృష్టిలోవుంచుకున్నప్పుడు ఎన్ని చిక్కులున్నప్పటికీ సంతృప్తికరమైన అంతిమ పరిష్కారాన్ని సాధించే దృష్టితో సంప్రతింపుల పద్ధతి మాత్రం కొనసాగుతూనే వుండాలి"

దక్షిణ భారత టెన్నిస్ ఛాంపియన్ షిప్

తిరిగి కృష్ణన్ గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 18

దక్షిణ భారత టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ ఫైనల్స్ పోటీలో బెంగాల్‌కు చెందిన అఖ్తర్ అలీని 6-2, 6-1 పాయింట్లు తేడాతో ఓడించి రామనాథన్ కృష్ణన్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నారు

పురుషుల డబుల్స్‌పతకాన్నికూడ అఖతర్ అలీ, ప్రేమ్‌జిత్‌లను ఓడించి ముఖర్జీతో కలిసి కృష్ణన్ గెలుచుకొన్నారు

స్త్రీల సింగిల్స్ పతకాన్ని కుమారి అప్పయని 6-4, 6-4 పాయింట్ల తేడాతో ఓడించి ఆస్ట్రేలియాకు చెందిన కుమారి మార్గరెట్ హెల్యార్ గెలుచుకొన్నది

బ్రిటిష్ మాజీ ప్రధాని అట్లీ ఫిబ్రవరి 21 వ తేదీన ఢిల్లీకి వస్తారు

♦ ♦ ♦

కలకత్తాలో వున్నప్పుడు బ్రిటిష్ రాణి గుర్రపుపందాలకు హాజరయ్యారు

ఆంధ్రశాసనసభ చుట్టుపట్ల సభలపై నిషేధం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

ఫిబ్రవరి 20 వ తేదీనుండి, 25 వ తేదీవరకూ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ భవనాల చుట్టూ ఎట్టి సభలుగాని, ఊరేగింపులుగాని జరుపరాదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీ చేసింది (వి వి)

పెకింగ్‌లో ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

లని మలయా ప్రభుత్వం కోరింది మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహ్మాన్ ఒక ప్రకటన చేస్తూ కాంగో సంక్షోభాన్ని అంతమొందించడానికి శాంతిని కాంక్షించే దేశాలు నికరమైన చర్యలు తీసుకుంటేనే తప్ప అక్కడ పరిస్థితి అత్యంత విషాదకరంగా పరిణమిస్తుందని హెచ్చరించారు

ఇరాక్, నార్వేలలో

ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో గత రాత్రి ఇరాక్ ప్రజాకోర్టు అధ్యక్షుడు కర్నల్ ఫాధిల్ అబ్బాస్ మహ్దీ ప్రసంగిస్తూ అమెరికా, బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదానికి బిరాస కార్యదర్శి హామర్షెల్డ్ ఒక తొత్తుగా తయారయ్యాడనీ, అతన్ని వెంటనే బర్తరఫ్ చెయ్యాలనీ డిమాండు చేశారు

నార్వే ప్రభుత్వం నేడొక ప్రకటన చేస్తూ పాట్రిస్ లుముంబా మరణానికి తాను విచారపడుతున్నానని తెలిపింది

టోక్యోలో

జపాన్ రాజధాని టోక్యోలో వున్న బెల్జియం కార్యాలయం ఎదుట లుముంబా చావుకు నిరసన ప్రకటిస్తూ కార్మిక సంఘాలు, సాంస్కృతిక సంస్థలకు చెందిన 60 మంది ప్రదర్శన చేశారని టోక్యో పోలీసులుచెప్పారు

ఈ ప్రదర్శకులందరు ప్రశాంతంగానే వున్నారన్నారు

ఇకముందు ఎలాంటి ప్రదర్శనలు జరిగినా అందుకు సంసిద్ధంకావడానికి బెల్జియం కార్యాలయంముందు సిఐడి పోలీసుల బందోబస్తు చేయబోతున్నారు

"గిజెంగా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించాలి"

హైద్రాబాద్ బహిరంగసభ తీర్మానం: హామర్షెల్డ్ వైదొలగాలని డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

బిరాస కార్యదర్శి హామర్షెల్డ్‌ను తక్షణం కార్యదర్శి పదవి నుండి తొలగించాలని, స్టాన్లీవిల్లీ (ఓరియంటేల్ రాష్ట్రం) లోని గిజెంగా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించాలని నిన్నరాత్రి యిక్కడ లుముంబా హత్యను ఖండిస్తూ జరిగిన బహిరంగసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

బహిరంగసభను హైద్రాబాద్ నగర కమ్యూనిస్టు సమితికి చెందిన కవాడిగూడపార్టీ శాఖ యే ర్పాటు చేసింది కాంగో మహానాయకులు లుముంబాను, ఆయన అనుచరులిద్దరినీ పోంబే బిద్రోహముతో హత్య గావించినందుకు మహాసభ తన తీవ్రసంతాపాన్ని ప్రకటిస్తూ మరో తీర్మానం చేసింది లుముంబా, ఆయన అనుచరుల కుటుంబాలకు తన సానుభూతిని ప్రకటించింది

ఇక్కడి అమెరికా సమాచారశాఖ కార్యాలయం ఎదుట శాంతియుత ప్రదర్శన జరిపినవారిపై పోలీసులు లాఠీఛార్జీ జరిపి వారిలో కొంతమందిని అరెస్టుచేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ సభవారు మరో తీర్మానం ఆమోదించారు

కవాడిగూడ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి సోమలింగం అధ్యక్షతన ఈ సభ జరిగింది

ఈ సభలో నికింద్రాబాద్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్ సాంబమూర్తిప్రసంగిస్తూ, లూమన్, కాంగో, ఆఫ్రికాయాలలో రాజకీయ పరిణామాల ఫలితంగా నేడు ప్రపంచం క్లిష్టమైన దినాలు గడుపాల్సివచ్చిం దన్నారు లుముంబా హత్య అనంతరం బిరాసపై ప్రపంచ ప్రజలకు విశ్వాసం సడలిపోయిం దన్నారు

శ్రీ సాంబమూర్తి యింకా యిలా అన్నారు

"ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం నానాజాతిసమితి విఫలమైపోయింది అదే పద్ధతిలో తిరిగి ఈనాడు, కార్యదర్శి హామర్షెల్డు సామ్రాజ్యవాదానుకూల చర్యలవల్ల ఐక్య రాజ్య సమితి కూడా విఫలం కావచ్చు కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా చేయడంలో బిరాస వహించిన పాత్రను గుర్తుంచుకుంటే, ఇటు మన దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులను ఎదుర్కొనడానికి మనం ఎంత అప్రమత్తతతో మెలగాలో అర్థపడుతుంది ఈ విషయంలో ప్రజలు జాగరూకులై వుండాలి"

తరువాత ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, బెల్జియం సామ్రాజ్యవాదులు కాంగో ప్రజలను శతాబ్దాలుగా దోచుకుంటూ వచ్చారని అన్నారు

కాంగో పరిస్థితిపై సెకౌటూరే విజ్ఞప్తి

కోహాట్రి, ఫిబ్రవరి 18

"కాంగో పరిస్థితిని మరింత విషమింప జేయడానికి సామ్రాజ్యవాదం పన్నిన కుట్రకు వ్యతిరేకంగా మేము సాగించే పోరాటానికి సహాయపడవలసిందని కోరుతూ ఆఫ్రికా, ఆసియా, తదితర దేశాల అధిపతులందరకూ గినీ అధ్యక్షుడు సెకౌటూరే నేడొక విజ్ఞప్తిపంపారు

ఆ విజ్ఞప్తిలో పాట్రిస్ లుముంబాను హత్యచేసినతర్వాత గినీ తీసుకొన్న చర్యలను వివరించారు అవి ఇవి

1 కాంగోలో బిరాస నాయకత్వం వహించిన పాత్రను భద్రతా సంఘం ఖండించాలని డిమాండు చేయడం

2 ఈ బిరాస నాయకత్వంలో విశ్వాసరాహిత్యాన్ని ప్రకటించి, గినీలోవున్న బిరాస ప్రతినిధులను, సలహాదారులను వెంటనే పంపించివేయడం

3 ఓరియంటేల్ రాజధానిలో గిజెంగా నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వాన్ని కాంగో చట్టబద్ధమైన ప్రభుత్వంగా గుర్తించడం

గతమంగళవారంనాడు అధ్యక్షుడు టూరే బిరాస కార్యదర్శికి ఒక తంతి పంపుతూ అందులో గినీలోవున్న బిరాస సిబ్బందినంతనూ ఉపసంహరించి వేయాలనీ, హామర్షెల్డ్ తన ఉన్నత సహచరులతోసహా రాజీనామా ఇవ్వాలనీ డిమాండు చేశారు

గినీలోవున్న ఆరుగురు బిరాస ఉద్యోగులు వచ్చేవారంలో వెళ్ళిపోవడానికి తయారవుతున్నారు

"ఆహారకొరత సిగ్గుచేటు"

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వ్యాఖ్య

హైద్రాబాదు, ఫిబ్రవరి 18

భారత దేశం వ్యవసాయిక దేశమైనప్పటికీ ఆహారధాన్యాలకొరతవల్ల బాధపడడం సిగ్గుచేటని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ అన్నారు

[illegible] వ్యవసాయ ఉత్పత్తిని పెంచే పద్ధతిని ప్రచారంచేసి ప్రోత్సహించేందుకు 1961లో బిరాసకు చెందిన ఆహార, వ్యవసాయసంస్థ ప్రారంభించిన విత్తనాల ఉద్యమంలో భాగంగా రాష్ట్ర ఉద్యమాన్ని నేడిక్కడ జూబిలీహాల్లో ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు

సభకు రాష్ట్రవ్యవసాయశాఖామంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు

ప్రారంభోపన్యాసంలో శ్రీ సంజీవయ్య ఇలాఅన్నారు:

"జనాభా పెరుగుతున్నందువల్ల ఆహారసమస్య తలెత్తుతోంది అందుకు వ్యవసాయోత్పత్తిని పెంచాలనేసమస్య పరిపాలకులకు, శాసకులకు యెదురైంది ఇందుకు నీటిపారుదల పథకాలు, ఎరువుల సప్లయి, సవీన వ్యవసాయ పనిముట్లు శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించడంతోపాటు మేలిరకపు విత్తనాలు వాడడం చాల ప్రాధాన్యమైంది

ఆంధ్రప్రదేశ్‌లో మేలిరకపు విత్తనాలు వినియోగించినందువల్ల బియ్యం, ధాన్యం ఉత్పత్తి రెండవ ప్రణాళికాకాలంలో ఎనిమిదిశాతం పెరిగింది

భారతదేశం వ్యవసాయిక దేశమైనకూడా ఆహార ధాన్యాల కొరతవల్ల బాధపడడం సిగ్గుచేటు విదేశాలనుండి ఆహారధాన్యం దిగుమతి కొరకై వెచ్చించే ధనాన్ని పరిశ్రమలకు, నీటిపారుదల పథకాలు, ఎరువుల పరిశ్రమలపై వినియోగించితే దేశం అద్భుతంగా ముందుకుపోతుంది

అంతకుముందు మంత్రులకు వ్యవసాయశాఖాడైరెక్టరు శ్రీ డి విశ్వనాథరెడ్డి స్వాగతం చెప్పారు

ద్రాక్షతోట పెంచడంలో అంతర్జాతీయ ఖ్యాతికూడా పొందిన రైతు డాక్టర్ రామకోటేశ్వరరావును ముఖ్యమంత్రి సభలో ప్రశంసించి పూలమాల వేసి గౌరవించారు

భూటాన్ మహారాజు బొంబాయి పయనం

మద్రాసు, ఫిబ్రవరి 19

భూటాన్ మహారాజా ఇవాళ ఉదయం రాష్ట్రపతి ప్రత్యేక విమానం "రాజహంస"లో బొంబాయి వెళ్లారు భూటాన్ మహారాజా ఇక్కడ రెండు రోజులున్నారు విమానాశ్రయంలో మద్రాసు గవర్నర్, ముఖ్యమంత్రి వీడ్కోలిచ్చారు

సామ్రాజ్యవాదులను 'హతమార్చండి'

కరాచీలో విద్యార్థుల ప్రదర్శన

కరాచీ, ఫిబ్రవరి 18

"హంతకుడు హామర్షెల్డ్," "హామర్షెల్డ్‌ను లాగెయ్యండి," 'భూనీలోర్ హోంబే,' 'లుముంబాసంప్రేమిస్తున్నాం' అని వున్న పతాకాలుధరించి కరాచీలోని పదువందలమంది కళాశాల విద్యార్థులు నేడు నగరంలో ఊరేగింపు జరిపారు విద్యార్థులు నిన్నటినుండి ప్రదర్శనలు జరుపుతూనే వున్నారు

ఊరేగింపు సింధ్ ముస్లిం కళాశాలవద్ద ప్రారంభమైంది 1958 అక్టోబరు నెలలో సైనిక పరిపాలన ప్రకటించితర్వాత ఇంతటిపెద్దయెత్తునప్రదర్శనఇంతకుముందు దేన్నడూ జరగలేదు

'బిరాసను విచ్ఛిన్నం చేయండి' 'సామ్రాజ్యవాదులను హత మార్చండి' అనే నినాదాలు విద్యార్థులు ఊరేగింపులో యిచ్చారు

తర్వాత విద్యార్థులు సభ ఏర్పాటు చేసి లుముంబా హత్యను నిరసిస్తూ, కాంగో చట్టబద్ధ గిజెంగా ప్రభుత్వాన్ని పాకిస్తాన్ వెంటనే గుర్తించాలంటూ తీర్మానం చేశారు

ఢిల్లీనుండి వెలువడే ఇంగ్లీషు దినపత్రిక "హిందూస్తాన్ స్టాండర్డ్" త్వరలో నే మూసివేయబడగలదని తెలుస్తోంది

అద్భుతమైన సమాచారం

శుక్రగ్రహానికి పంపిన సోవియట్ రాకెట్ అందిస్తోందని వార్త

మాస్కో, ఫిబ్రవరి 18

శుక్రగ్రహానికి జటివల సోవియట్ యూనియన్ పంపిన రాకెట్ విజయవంతంగా ఎగిరిపోతున్నదనీ, అక్కడనుండి జయప్రదంగా సమాచారం సేకరించడం జరిగిందనీ సోవియట్ వార్తాపత్రిక ఇజ్వెస్తియా' నేడు ప్రకటించింది

రేడియోద్వారా రాకెట్ నుండి చాల సమాచారం అందుతున్నదని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది రాకెట్ సెకండుకు రెండున్నర మైళ్ల వేగంతో శుక్రగ్రహం వైపుకు అనుకున్న ప్రకారం పోతున్నది

ఇప్పటికి ఆరురోజుల కింద రాకెట్ ప్రయోగం జరిగింది శుక్రగ్రహం భూమినుండి రెండుకోట్ల అరవై లక్షల మైళ్లదూరాన వున్నప్పుడు రానున్న మే నెల15, 80 తేదీల్లోగా రాకెట్ చేరుకొంటుంది

రాకెట్ నుండి విడుదలకాబడ్డ కొన్ని సారి సమాచారం సేకరించబడుతుంది భూమినుండి పంపిన గుర్తులు అక్కడికి అందుతున్నాయని కూడ 'టాస్' తెలియజేసింది బంగీలోని పరికరాలు చక్కగా పనిచేస్తున్నాయి

రేపు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు భూమినుండి 15 లక్షల 75వేల 447 మైళ్లు దూరాన రాకెట్ పోతుంది

నిఖిల మానవాళికి మహావిజయం

శుక్రగ్రహానికిరష్యా రాకెట్ ప్రయోగంపైనెహ్రూవ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

శుక్రగ్రహానికి సోవియట్ యూనియన్ రాకెట్‌ను పంపడం సోవియట్ శాస్త్రవిజ్ఞానానికి, ఆటంబాంబు నిఖిల మానవాళికి అత్యద్భుతమైన విజయమని ప్రధాని నెహ్రూ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కుపంపిన ఒక తంతిలో ప్రస్తుతించారు

కాటంగా సైనికులకు, బలూబా తెగలకుసాయుధపోరు

ఎలిజబెత్‌విల్లీ, ఫిబ్రవరి 18

ఇక్కడకుదూరాయాద్యదిశలో200మైళ్ళ దూరానవున్న ల్యూనాబద్ద లుముంబాను బలపరచే బలూబా తెగలకు, కాటంగా సైనికులకు మధ్య నిన్న సాయుధ పోరాటం జరిగిందని బిరాస ప్రతినిధి ఒకరు చెప్పారు అక్కడ పరిస్థితి చాలా ఉద్రిక్తంగా వున్నదన్నారు కాని బిరాసలోని బెల్గాండు సైనికదళాలవారు యీపోరాటం అంత తీవ్రమైనదికాదని సూచించారు

ఉత్తర కాటంగాలో ఇక్కడకు 875 మైళ్ళ దూరాన ఒక చోట కాటంగా సైనికులను కొందరిని చూచామని బిరాసలోని స్వీడన్ సైనికులు చెప్పారు

హామర్షెల్డ్‌లో కసవూబూవిశ్వాసం

లియొపాల్డ్‌విల్లీ, ఫిబ్రవరి 18

బిరాస కార్యదర్శి హామర్షెల్డ్‌లో తనకు పూర్తివిశ్వాసమున్నదనీ, తన ప్రభుత్వం హామర్షెల్డ్‌కు పూర్తి సహకారం అందజేయగలదని కాంగో అధ్యక్షుడు కసవూబూ తెలియజేశారని కాంగో వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

తన పౌరులకు బెల్జియం హెచ్చరిక

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 18

కెయిరోలో బెల్జియంరాయబారి కార్యాలయంమీదను, బ్రస్సెల్స్‌లో విశ్వ ఆరబ్ రిపబ్లిక్ కార్యాలయంమీదను దాడులు జరిగినతర్వాత తయారైన ఉద్రిక్త పరిస్థితిలో బెల్జియన్ పౌరులు ఎల్లవేళా విశ్వ ఆరబ్‌రిపబ్లిక్‌కు కళ్ళు రాదని బెల్జియం ప్రభుత్వం హెచ్చరించింది

బ్రస్సెల్స్‌లో తమ కార్యాలయం మీద దాడులుజరిగినందుకు విశ్వఆరబ్ రిపబ్లిక్, సోవియట్ రాయబారులు నేడు బెల్జియం ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు

ఒరిస్సాలో కాంగ్రెసు మంత్రివర్గ స్థాపనా యత్నాలకు నిరసన

16 మంది కాంగ్రెసు శాసన సభ్యుల లేఖ

భువనేశ్వర్, ఫిబ్రవరి 18

ప్రస్తుతం ఒరిస్సాలోవున్న మిశ్రమ మంత్రివర్గం రద్దుఅయిన తరువాత కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలిస్తే శాసనసభలో కాంగ్రెసు పార్టీ సభ్యత్వానికి రాజీనామా యివ్వవలసిందిగా ఆ లేఖలో వారు కోరారు

కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పరచడం కాంగ్రెసు ప్రయోజనాలకు అనుగుణ్యంకాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు

ప్రకటన

విజయవాడ గాంధీనగరము వుడుతావారి వీధిలో 19-9-288 నంబరుగల డాబాయింటియందు నాకు సంపూర్ణ హక్కుభుక్తములు కలవు నా తమ్ముడు ముసునూరు నారాయణకు యెట్టిహక్కులు లేనప్పటికీ,ఆ యింటిని అమ్ముటకు ప్రయత్నించుచున్నట్లు నాకు తెలియవచ్చినది నా తమ్ముడు చేయు అన్యాక్రాంతములు నన్ను బైండుచేయవు అని వెల్లడిని యిందు మూలముగా తెలియజేయడమైనది

రావి రమాదేవి



ఇపుడు కొత్త నమూనాలో

జెరాడ్ రేడియోలభించును

తక్కువ ఖరీదులో పెద్ద సెట్టు

మోడల్ A 222 ధర రు 225/-

జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్

38 మింట్ స్ట్రీట్ మద్రాసు 3

PSHC 1.68

ఆ అద్భుత ఆనందం

కొత్త టాయిలెట్ సబ్బు

మాయ నుంచి

వచ్చే విశాగడ నురుగువల్ల

మీ చర్మానికి

పత్రమృదుత్వం పుష్కలంగా

లభిస్తాయి.

వ్యవసాయ అయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

సంపాదకవర్గం కొ.మూరు జానుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, పిలుకూరి బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ -2